


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 05 జనవరి 2026

పేజీలు 15







బియ్యం పట్టుకున్న చోటే తనిఖీల కోసం సమయం వృథా చేయకుండా వెంటనే గుర్తించే అవకాశం ఈ కిట్ల ద్వారా సాధ్యమవుతుంది.

## చౌక బియ్యం దందా కట్టడికి

# సాధ్యమేనా..?



అక్రమ రవాణా అడ్డుకట్టకు రాపిడ్ కిట్లు

ఇక చౌక బియ్యానికి రంగు పడుద్ది..!

గతంలో నమూనాలు తెరచాటు

చౌక బియ్యం దందా కట్టడికి సాధ్యమేనా అంటే అవును సాధ్యమే అంటున్నారు పౌరసరఫరాల అధికారులు. తాడిపత్రి పౌరసరఫరాల అధికారి మల్లేష్ :మేజర్ న్యూస్: తో చౌక బియ్యం అక్రమ రవాణా కట్టడి పై వివరాలు వెల్లడించారు. పేదలకు అందిస్తున్న బియ్యం అక్రమంగా నిల్వచేస్తే సులభంగా గుర్తించేలా ర్యాపిడ్ కిట్ల ద్వారా అడ్డుకట్ట వేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది.

03

తాడిపత్రి, మేజర్ న్యూస్



## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ మౌర్య

**లేపాక్ష మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య కుటుంబ సమేతంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయనకు లేపాక్ష తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బొకే ఇచ్చి స్వాగతం పలికారు, ఆ తర్వాత వేద పండితులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, లేపాక్ష ఆలయ విశిష్టతను గైడ్ విరూపణ ద్వారా వారికి తెలియజేశారు ఆ తర్వాత ఆలయం లోని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల అందించారు చివరగా ఆలయ మర్యాదలతో వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, ఆర్ ఐ ప్రమీల, రెవెన్యూ సిబ్బంది ఆంజనేయులు, రామకృష్ణ ,వేద పండితులు శ్రీనివాస శర్మ , దేవాదాయ శాఖ సిబ్బంది మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖలో ఆ..సామి

### కాంట్రవర్సీ లేకుండా కోట్లల్లో అవినీతి...

### అనంత ఎంఈఓ లలో ఆయనే టాప్...

### చిక్కడు.. దొరకడు.. కనబడడు.. ఎవరా ఎంఈఓ..?

అనంతపురం విద్య మేజర్ న్యూస్

మండల విద్యాశాఖ అధికారుల బదిలీలు జరగక పుష్కరకాలం పైబడడంతో ఎక్కడిక క్కడ పాతుకుపోయి మండలాధీశులుగా చలా మణి.. కాదు కాదు చెలరేగిపోతున్న కొందరి మండల విద్యాశాఖ అధికారుల అవినీతి డొంకను కదిలిస్తే.. అక్రమాల పుట్టలు అవాక్కయ్యేలా చేస్తున్నాయి.

05




## ఎంఈఓ నిర్లక్ష్యం, పది విద్యార్థులకు శాపం..

### 100 రోజుల ప్రణాళిక పై పర్యవేక్షణ శూన్యం...

### గతంలోనూ విద్యార్థులతో పనులు చేయించిన వైనం...

### డిఈఓ చర్యలు తీసుకునేరా..?

విద్యార్థుల జీవితాల్లో కీలక మలుపైన పదవ తరగతిలో మెరుగైన ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించాలన్న సంకల్పంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు విద్యాశాఖ అధికారులు 100 రోజుల ప్రణాళిక రూపొందించిన విషయం విధితమే. ఈ క్రమంలో ఉపాధ్యాయ సంఘాల నుండి పలుమార్లు సవరణలు, మినహాయింపులు కోరుతూ డిమాండ్ లు ఎదురైన విద్యాశాఖ విద్యార్థుల ఉత్తీర్ణత ప్రామాణికం అన్నట్టుగా వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తోంది.

పెద్దవడుగూరు మేజర్ న్యూస్

ఈ క్రమంలో అనంతపురం జిల్లాలోని 46 మంది హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు కూడా పంపించింది. ఈ సంఘటన జరిగి పట్టు మనీ రెండు రోజులు కూడా గడవకముందే పెద్దవడుగూరు మండలంలో ఎంఈఓ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఆయనకు ప్రభుత్వ లక్ష్యం.. విద్యార్థుల ఉత్తీర్ణత.. అధికారుల ఆదేశాలు ఏమాత్రం పట్టవని మరోసారి రూడి అయింది. ఆవు చేనులో మేస్తే.. దూడ గట్టును మేస్తుందా అన్న సామెతకు అతికినట్టుగా సరిపోతుంది ఆదివారం జరిగిన వ్యవహారం. ఎంఈఓ పర్యవేక్షణ లోపం కారణంగా మండల పరిధిలోని దిమ్మగుడి పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం 1:00 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిన ప్రధానోపాధ్యాయులు ఉదయం 11:30 గంటలకే విద్యార్థులను పంపించేశారు. చిత్రచేడు పాఠశాలలో కూడా అధికారులకు ఫోటోలు పంపించిన అనంతరం తరగతులను ముగించేశారు. మధ్యాహ్న భోజనాన్ని సైతం పాఠశాల విద్యార్థులు ఇంటి వద్ద నుండి క్యారియర్ తెచ్చుకున్నట్లు విద్యార్థులే బాహాటంగా చెప్పడం గమనార్హం.

04



## జగన్‌ది వినాశనం..

## సీఎం చంద్రబాబుది విజన్

### దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించారు

### ట్రూ అప్ ఛార్జీల విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై పరిటాల సునీత హర్షం

### ప్రజలపై రూ.4,498 కోట్లు భారం పడకుండా చేశారన్న ఎమ్మెల్యే సునీత

**చెన్నేకొత్తపల్లి(మేజర్ న్యూస్):** జగన్ రెడ్డిది విధ్వంసకర పాలన అయితే.. ముఖ్యమంత్రి చంద్రబాబుది విజనరీ పాలన అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు విద్యుత్ వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలే నిదర్శనమన్నారు. తాజాగా ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జిల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ప్రభుత్వం మాది అన్నారు. 2019లో జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకరం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అలా చేయకపోగా.. విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు

మిగతా 2లో

## ఎమ్మెల్యే అమిలినేని చొరవతో తిరిగి గోళ్ళ గ్రామానికి హెూమియో ఆసుపత్రి

### ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన గోళ్ళ పంచాయతీ ప్రజలు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండలంలోని గోళ్ళ గ్రామంలో ఎన్నో ఏళ్లగా ఉన్న హెూమియో ఆసుపత్రి ద్వారా అనేక మంది తమ చిన్న పాటి వ్యాదులకు హెూమియో మందులనే వాడే వారు గత ప్రభుత్వంలో నాయకుల నిర్లక్ష్యం కారణంగా వసతులు సరిగా లేవని మెడికల్ ఆఫీసర్ ఇక్కడి నుంచి ఆసుపత్రిని స్థానిక సర్పంచ్ కు కానీ స్థానిక నాయకులకు కూడా చెప్పకుండా కురుగుంటకు మార్పు చేసుకున్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విషయం సర్పంచ్, స్థానిక నాయకులకు తెలియడంతో వెంటనే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకువచ్చారు..వెంటనే స్పంచిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ వారిని కలసి ఈ ప్రాంతంలో హెూమియో ఆసుపత్రి ప్రధాన్యత వివరించి తిరిగి ఆసుపత్రిని , మండలం గోళ్ళ గ్రామంలో ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్, గ్రామస్థుల వినతిపత్రంతో తన లేకను అందజేయగా స్పందించిన ఆయుష్ అధికారులు తిరిగి గోళ్ళ గ్రామంలో హెూమియో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని జీవో జారిచేయడం జరిగింది..దీంతో వెంటనే స్పందించి ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

## హీరేహాళ్ మండల ఉత్తమ తెదేపా కార్యకర్తలు పలువురికి ప్రశంసా పత్రాలు అందజేత



డి హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, నారా లోకేష్ చేపట్టిన ఉత్తమ కార్యకర్తలుగా రాష్ట్రవ్యాప్తంగా తెదేపా కార్యకర్తల కు ప్రశంస పత్రం విధితమే.. ఈ నేపథ్యంలో ఆదివారం రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో హీరేహాళ్ మండలంలో పలువురు తెదేపా కార్యకర్తల కు ఉత్తమ కార్యకర్తగా ప్రశంస పత్రం అందించారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, ఉత్తమ కార్యకర్తలుగా మురడి, చన్న వీర, తమ్మేపల్లి గోపాల్, సరబాయి, హీరేహాళ్ లింగప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే!!

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : దేశంలోనే విద్యుత్ ఛార్జీలను తొలిసారి తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కే దక్కుతుం దని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల వల్ల సంక్షభంలోకి వెళ్లిన విద్యుత్ వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెట్టారని,అలాంటి పరిస్థితులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అధిక విద్యుత్ బిల్లులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రైతులు, విద్యుత్ వినియోగదారులు, ఆక్వా రైతులు, గృహ వినియోగదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యుత్ రంగాన్ని దివాలా దిశగా నడిపిన గత పాలనకు భిన్నంగా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.2019ఉ2024 మధ్యకాలంలో రూ.4,498 కోట్ల విద్యుత్ భారం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకుంటూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.విద్యుత్ రంగాన్ని కాపాడేందుకు, ప్రజలకు అనుకూలంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయన్నారు. రానున్న రోజుల్లో రిన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ, తక్కువ విద్యుత్ బిల్లులతో ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు.సొలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఇళ్లు, పాఠశాలలు, వ్యవసాయ రంగంలో ప్రత్యేక ప్రోత్సాహక పథకాలు అమలు చేయనుందని వివరించారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.20 వేల వరకు అదనపు సబ్సిడీతో కూటమి ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసిందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.

# జగన్‌ది వినాశనం..

*(మొదటి పేజీ తరువాయి)*

పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపారన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్ణయాలతో విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇలాంటి మూర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షలకోట్లు అప్పులు మిగిల్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు స్పష్టమైన హామీ ఇచ్చారని.. తాము విద్యుత్ ఛార్జీలు పెంచమని..అలాగే తగ్గిస్తామని కూడా చెప్పారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థకు మళ్లీ జీవం పోశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. తాజాగా 2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ. 4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా.. ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ఇదే తొలిసారి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ ను కొనుగోలు చేయడమే కాకుండా.. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. సోలార్ పవర్ ను ప్రొత్సాహించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ల పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సడీతో కూటమి ప్రభుత్వం ఇస్తోందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించిన ఆర్డిఓ రాజాబాబు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద గుంతకల్ ఆర్డీవో. రాజాబాబు,పెద్దవడుగూరు ఎస్సై.ఆంజనేయులు పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్డిఓ రాజాబాబు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధన పై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఫోర్ వీలర్ వాహనాలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడం నేరమని, అలాగే మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా చట్టపరంగా మోటర్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండిషన్లో ఉండకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యం సేవించి వాహనాలు అతివేగం నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో క్రమ శిక్షణ తో వాహనాలు నడపాలని తద్వారా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలని తెలియజేశారు.

## బొమ్మనహల్ ఎంపీపీ ఎన్నికను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలి

### మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికను ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురం అడిషనల్ ఎస్పీ ని కలిసిన వై ఎస్ ఆర్ సి పి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వై విశ్వేశ్వర్ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి తదితర నాయకులు, ఎన్నికల నిర్వహణపై వినతిపత్రం అందజేశారు.

**అనంతరం తలారి రంగయ్య మీడియాతో మాట్లాడుతూ...**

బొమ్మనహల్ మండలంలో తమకు స్పష్టమైన ఎంపీటీసీల మెజార్టీ బలం ఉందని ఆయన స్పష్టం చేశారు. మెజార్టీ సభ్యుల మద్దతు తమకే ఉన్నందున, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఈ సందర్భంగా ఏఎస్పీని కోరినట్లు తలారి రంగయ్య తెలిపారు.

## థైరాయిడ్, క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : థైరాయిడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు ఆ నలుగురు సేవా సమితి సభ్యులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గుంతకల్ పట్టణంలోని ఎస్.జె.పి ప్రభుత్వ పాఠశాల దగ్గర నివాసముంటున్న వరలక్ష్మి, ఓంకార్ దంపతులు గత మూడు సంవత్సరాలుగా థైరాయిడ్ క్యాన్సర్ కారణంగా అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఆ నలుగురు వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ తెలిపారు. వీరి పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాలాజీ వారి మిత్రులు, వారికి కొంత ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారని, వారికి తోడుగా ఆ నలుగురు సేవాసమితి కూడా రూ.10 వేల సహాయం వరలక్ష్మికి అందజేయబడిందని తెలిపారు. అందువలన ఆనలుగు సేవా సమితి సవినయంగా అవకాశమున్న వారు ఈ కుటుంబానికి చిన్నసహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కోరారు.

## ఇసుక మేటలు పడి 30 గొర్రెలు మృతి...

### విషాదం మిగిల్చిన అక్రమ ఇసుక గుంతలు







శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం సలకం చెరువు గ్రామ సమీపంలోని కూతలేరు వాగు పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఇరువేందుల, చిన్నమట్ల గొంధి గ్రామాలకు చెందిన గొర్రెల కాపర్లు గొర్లకు నీరు తాపుకునేందుకు గొర్ల మందను వెళ్లగా గొర్రెలపై ఇసుక దిబ్బలు కూలి పడటం తో దాదాపు 25నుంచి 30 గొర్రెలు మృత్యు వాత పడ్డాయి.వివరాల్లోకి వస్తే శింగనమల మండలంలో అక్రమ ఇసుకాసురులు వాగులు,వంకలు ఎక్కడపడితే అక్కడ ఇసుకను తవ్వేస్తున్నారు. అదేవిధంగా సలకంచెరువు కూతలేరు వంకలో ఇష్టానుసారంగా బావులను తలపించేలా గుంతలు తవ్వి ఇసుకను తరలించుకుపోయారు. కనీసం ఆ ఇసుక గుంతలను జెసిబి లతో చదును చేసిన పాపాన పోలేదు.ఇది తెలియని గొర్రెల కాపర్లు తమ గొర్రెలను నీరు తాపుకొని ప్రక్కనున్న పొలంలో మేపుకోవాలని వాగు వద్దకు తీసుకెళ్లారు.ఏ పాపం తెలియని గొర్రెలు కాపర్లు వాటిని వాగులోకి దింపారు. కొన్ని గొర్రెలు ఒక గుంపుగా ఏర్పడి ఒక ఇసుక మేటపైకి ఎక్కాయి. ఇసుక మేట ఒక్కసారిగా నీటిలోకి పడిపోవడంతో అక్కడున్న దాదాపు 30 గొర్రెలు మీద పడీపోవడంతో గొర్రెలు చనిపోయినట్లు గొర్రెల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా గుంతలు తవ్వి ఇసుకను తరలించకపోవడంతోనే ఈ ప్రమాదం ఏర్పడిందని చుట్టుపక్కల ప్రాంతాల రైతులు కూడా తమ పొలాల సమీపంలో అక్రమంగా ఇసుక తరలించకపోతున్నారని అధికారులకు తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని వారు వాపోయారు. గొర్రెలు,పశువులకే కాదు మనుషులకు కూడా పెను ప్రమాదం పొంచి ఉందని ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ప్రభుత్వం తమ కుటుంబాలను ఆదుకొని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని వారు విన్నవించారు.

## రేపు బొమ్మనహాల్‌కు తెలుగు తమ్ముళ్లు తరలిరండి

బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలోని బొమ్మన హాల్ లోని సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున స్వగ్రహము నందు తెలుగుదేశం పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 8గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తెలుగు తమ్ముళ్లు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చౌక బియ్యం దందా కట్టడి సాధ్యమేనా...?

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రతి నెల రేషన్ బియ్యం లబ్ధిదారుల ఇళ్లకు చేరక ముందే అక్రమార్కులు చెంతకు చేరుతున్నాయి. పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కుల ఆటలు ఇక సాగవు అంటున్నారు అధికారులు. చౌక బియ్యాన్ని క్షణాల్లో గుర్తించే విధంగా ప్రత్యేక కిట్లు అవసరమని కూటమి ప్రభుత్వం భావించి వీటిని పంపిణీ చేసింది. తాడిపత్రి నియోజకవర్గం లో మండలంలోని పౌరసరఫరాల అధికారులకు చేరాయి. వీటి వినియోగంపై ఉన్నతాధికారులు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

**చౌక బియ్యానికి రంగుపడుద్ది..** పేదలకు పోషకాలు అందించేందుకు చౌకబియ్యంలో ఐరన్, బీ 12, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు కలుపుతారు. సాధారణ బియ్యంలో అయితే ఇటువంటి పోషకాలు, రసాయనాలు ఉండవు. బియ్యం పట్టుకున్న తరువాత ఒక ప్లేట్లో బియ్యం తీసి మొత్తం తడిసేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్ జల్లుతారు. దీనిలో 10 శాతం థియోసైనేట్ ద్రావణాన్ని పోస్తారు. ఇలా చేసిన వెంటనే ప్రత్యేక పోషకాలున్న చౌకబియ్యం ఎరుపు రంగులోకి మారిపోతాయి. సాధారణ బియ్యం అయితే రంగు మారకుండా యథాస్థితిలో కనిపిస్తాయి. ఇలా చౌక బియ్యాన్ని క్షణాల్లో గుర్తించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**గతంలో నమూనాలు తెరచాటు...** గతం లో చౌక బియ్యం పట్టుకున్న సందర్భాల్లో నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించేవారు. ల్యాబ్ నివేదిక వచ్చి నిగ్గు తేల్చడానికి చాలా రోజులు పట్టేది. ఈలోగా అక్రమార్కులు తెరచాటు చక్రంతిప్పేవారు. ఇప్పుడు బియ్యం పట్టుకున్న వెంటనే ద్రావకాలతో తనిఖీ చేసి నిర్ధారించే ప్రత్యేక కిట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఘటనా స్థలంలోనే గుట్టు విప్పే అవకాశం ఉంది. దీంతో అక్రమార్కులు తప్పించుకునే అవకాశం ఉండదు.

# చట్టాన్ని ధిక్కరిస్తే నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తాం.. ఖబడ్దార్

### వైసీపీ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** చట్టాన్ని ధిక్కరించి, ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదు ఖబడ్దార్ అంటూ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వైసీపీ నాయకులను ఘాటుగా హెచ్చరించారు. బొమ్మనహాళ్ మండలంలో ఎంపీపీ ఎన్నిక విషయంలో శనివారం మెట్టుగోవిందరెడ్డి తనపై ఆరోపణలు చేయడాన్ని కాలవ ఆదివారం మీడియా ద్వారా తిప్పికొట్టారు. బొమ్మనహాళ్ ఎంపీపీ రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయిందన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నా తాను బొమ్మనహాళ్ కు వెళ్లలేదన్నారు. 6 నెలల్లో ముగియనున్న ఎంపీపీ ఎన్నిక విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి కణేకల్లుకు చెందిన గరుడచేడు రాజగోపాల్ రెడ్డి, గెణిగెర నాగిరెడ్డితో పాటు 50 మందిని వెంటేసుకుని వెళ్లి అధికారులను బెదిరించారన్నారు. వైసీపీ వారు గొడవ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు అక్కడికి వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. వైసీపీ నాయకులకు ఏదైనా అన్యాయం జరిగి ఉంటే సంబంధిత పోలీసులకు తగిన వివరాలతో పిర్యాదు చేస్తే, వారు చట్టరీత్యా చర్యలు తీసుకుంటరన్నారు. అలా కాకుండా తనను బాధ్యుడిని చేసి, రాజకీయంగా లబ్ది పొందాలనే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. అలా కాకుండా చట్టాన్ని ధిక్కరిస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఎంపీపీ ఎన్నికల్లో ఎవరైనా తోక జాడిస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణ మూర్తి, మండల కన్వీనర్ హనుమంతు, టంకశాల హనుమంతు, ధనార్జున, పురుషోత్తం, బూదూరు తిప్పేస్వామి, ఎల్లప్ప, ఆటో వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, బండి భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎన్నికపై అన్ని ఏర్పాట్లు పూర్తి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నూతన ఎంపీపీ ఎన్నిక నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిక చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్ పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం డిఎస్పి హెచ్చరించారు. నేడు జరిగే ఎంపీపీ ఎన్నికకు భారీ బందోబస్తు పోలీసులు తరలివచ్చారు.

## బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలి

### - మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) ఎన్నికను ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని ఎన్నిక నిర్వహించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. అనంతపురం అడిషనల్ ఎస్పీని కలిసిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వై విశ్వేశ్వర్ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి తదితర నాయకులు, ఎన్నికల నిర్వహణపై వినతిపత్రం అందజేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మీడియాతో మాట్లాడుతూ బొమ్మనహాల్ మండలంలో తమకు స్పష్టమైన ఎంపీటీసీల మెజార్టీ బలం ఉందని ఆయన స్పష్టం చేశారు. మెజార్టీ సభ్యుల మద్దతు తమకే ఉన్నందున, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఈ సందర్భంగా ఏఎస్పీని కోరినట్లు తలారి రంగయ్య తెలిపారు.

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ సేవలు చిరస్మరణీయం



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి తెలుపుతూ ఆదివారం దైవజనులు పాల్ రాజు ఫౌండేషన్ వారు నిర్వహించిన లూయిస్ బ్రెయిలి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలి అందుడైనా ఒక లిపిని కనుగొని ఈ రోజు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారు, ఎంతోమంది ఈ లిపిని చదివి ఐఎఎస్, ఐపిఎస్ అయ్యారని అయన సేవలు చిరస్మరణీయం జిల్లా వినియోగదారుల సంఘం గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అన్నారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, ఓబుళరాజు, మహిళ వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, వెటర్నరీ మల్లి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, వార్డెన్ నాగరాజు, స్ఫూర్తి నరసింహులు, ఇన్ఫిన్ ఫౌండేషన్ బాబ్జి, వస్సూరు స్వామి, జోసెఫ్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు కేక్ కత్తిరించారు.

## బండారు లీలావతిని సన్మానించిన దేగల కృష్ణమూర్తి



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఆమెను శాలవాతో సన్మానించి మెమెంటో అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు,రైతులు ఈ ఏడాది సుఖ,సంతోషా లతో జీవించే అదృష్టం ఆ దేవుడు అందరికి కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొయ్యగూర పెద్దన్న,దేగల మల్లికార్జున, వీరనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు గ్రామంలో నాకాబందీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు గ్రామం లో రూరల్ పోలీసులు నాకాబంధీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం గ్రామంలో అనుమానితుల ఇళ్లు, వాహనాలు విస్తృతంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంత జీవనం గడపాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

## మేజర్ గ్రామ పంచాయతీలో... నేడు గ్రామ సభ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో నేడు గ్రామసభ నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన ఉదయం 11 గంటలకు గ్రామసభ ఉంటుందని, పంచాయతీ గౌరవ సభ్యులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు తోడ్పాటు అందించి సహకరించాలని మరోసారి పిలుపునిచ్చారు.

## గాయపడిన వైసీపీ కార్యకర్త తిమ్మరాయుడును పరామర్శించిన పార్టీ నేతలు



**కంబదూరు/కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అండేపల్లి గ్రామంలో జరిగిన ఘర్షణలో గాయపడి, ప్రస్తుతం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త తలారి తిమ్మరాయుడును ఆది వారం పలువురు పార్టీ నాయకులు పరామర్శించారు. వైసీపీ కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ల సూరి, బ్రహ్మసముద్రం కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ ఆసుపత్రికి చేరుకుని తిమ్మరాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని తిమ్మరాయుడుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు ఏర్పాటు



**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆలయానికి విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థం కోసం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సును ఆదివారం ప్రారంభించారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో గల సేవాగడ్ నందు సేవాలాల్ ట్రస్ట్ అధ్యక్షులు జగన్నాధ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ కేశవ నాయక్, జనరల్ సెక్రెటరీ అశ్వర్థ నాయక్ ఆర్టీసీ సూపరిండెంట్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ ఆలయం, మాతా జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సుకు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాగడ్ నందు వెలసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్న సందర్భంగా ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8.20సమయం. సాయంత్రం 4.50గం లకు బస్సు రాకపోకలు జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. భక్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వచ్చేనెల ఫిబ్రవరి 13, 14, 15వ తేదీలలో జరగబోయే సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలకు సంబంధించి ఏర్పాట్ల పై బంజారా నాయకులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మారుతీ ప్రసాద్, ట్రెజరర్ బాల నాయక్, చక్రా నాయక్, రాథూర్ నాయక్ తో పాటు ట్రస్టు సభ్యులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకునికి వేద విజ్ఞాన నిధి బిరుదు ప్రదానం..!




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రిపట్టణం లోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మురళీకృష్ణ అయ్యంగార్ కు వేద విజ్ఞాన నిధి బిరుదును ఆదివారం ప్రధానం చేశారు. అనంతపురంలో బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆగమపండితులు, ధర్మ సంరక్షకులు అని కొనియాడుతూ బిరుదును ప్రధానం చేయడమే.. కాకుండా శాలువా కప్పి, జ్ఞాపికను అందచేసి సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పావగడ ఎమ్మెల్యే వెంకటేష్



**కల్యాణదుర్గం మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ నూతన సంవత్సరశీ శు భాకాంక్షలు తెలిపారు. బెంగుళూరు పట్టణం లోని ఎస్ ర్ సి కార్యాలయం లో పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ , ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు ఘన సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ కు.. ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రాణ స్నేహితుడు రాజా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో జిల్లా ట్రెజరర్‌గా ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెండవసారి ఏపీఎన్జీవో అనంతపురం జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రమణ ఆశీస్సులతో ప్రవీణ్ కుమార్ ఎన్నిక జరిగింది. తన పై ప్రగాఢ విశ్వాసంతో తనను ఎన్నుకున్న ఉద్యోగులందరికీ ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులు మహిళా ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పునరంకితమవుతానని ప్రవీణ్ కుమార్ అన్నారు.

## టైర్ల షాప్ నిర్వాహకుడి పక్క చూపులు..

**ఇతర షాపులపై నిఘా పెట్టే విధంగా సీసీ కెమెరా ఏర్పాటు..**

**తీవ్ర అభ్యంతరం తెలుపుతున్న మహిళ వ్యాపారులు..**




**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనంతపురం రాజు రోడ్డు లో ఉన్న ఓ టైర్ల షాప్ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంసంగా మారింది. తన టైర్ల షాపుకు పోటీగా ఉన్న మరో షాపు నిర్వాహకుడి షాపుకు ఎవరెవరు వస్తున్నారని నిఘా పెట్టేందుకు తనకు ఏమాత్రం సంబంధం లేకపోయినప్పటికీ రాజు రోడ్డు నుండి పాత డీఈవో కార్యాలయానికి వెళ్లే కమలానగర్ రోడ్డులో ఉన్న టెలిఫోన్ స్తంభానికి సీసీ కెమెరా అమర్చాడు. అసలు ఎందుకు అక్కడ సీసీ కెమెరా ఏర్పాటు చేశావన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం లేదు. అయితే.. షాపుల్లో మహిళలు కూడా కౌంటర్లలో ఉండడంతో అక్కడ ఉన్న షాపుల నిర్వాహకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రైవసీని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మహిళల పట్ల ఈ విధమైన వ్యవహారాలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జాతీయ త్రో బాల్ పోటీల్లో సత్తాచాటిన రంజిత్ కుమార్‌కు ఘన సన్మానం





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గుజరాత్ లో నిర్వహించిన 33 వ జూనియర్ బాలుర , బాలికల జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అనంతపురం జిల్లా ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి దూలం రంజిత్ సత్తా చాటారు. విద్యార్థిని రంజిత్ ను ఆదివారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీ బిఎన్ఆర్ కాలనీలో అఖిల గాండ్ల తెలుగుల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిల గాండ్ల తెలుగుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిగిచెర్ల నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. నరసింహుడు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కే.విజయలక్ష్మ, రాష్ట్ర మీడియా సెక్రటరీ కేపీ కుమార్, కార్యవర్గ సభ్యుడు ముత్యాల ఆదినారాయణ, అనంతపురం జిల్లా గాండ్ల సంక్షమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముకుందాపురం గంగాధర్, కోశాధికారి లక్ష్మనారాయణ, విద్యా కమిటీ కన్వీనర్ లెక్చరర్ పార్నపల్లి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పార్నపల్లి రామాంజనేయులు, యువజన సంఘం జిల్లా కన్వీనర్ పసల శ్రీనివాసులు, కాలనీవాసులు నాగరత్నమ్మ, సుభాషిణి, ఆలిం కాలనీ వాసులు రంజిత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ త్రో బాల్ పోటీల్లో ఏరా పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో.. దూలం లలిత, దూలం రామ్మోహన్ కుమారుడు దూలం రంజిత్ కుమార్. అద్భుతంగా ప్రతిభ కనబరిచి త్రో బాల్ పోటీల్లో జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, ఆ క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని తెలియజేసి విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల ఇంతటి ప్రతిభ కనబరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




**అనంతపురం నగరపాలక సంస్థకు అనుబంధంగా ఉన్న మెప్మా లో వివాదాలు రోజుకొకటి బయటపడుతున్నాయి. ఇప్పటికే మెప్మాలో నకిలీ సర్టిఫికెట్లతో కొలువు పొందిన వారి వ్యవహారం రచ్చ రచ్చ అవుతోంది. మెప్మాలో కమ్యూనిటీ ఆర్గనైజర్ల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా.. 900 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే వారిలో 24 మందిని మెప్మా వారు ఎంపిక చేశారు. ఇక్కడి వరకు అంతా బాగుంది.**

# మెప్మాలో అనర్హులకు అవకాశం...



### అర్హులకు అన్యాయం..

**చిలికి చిలికి గాలి వానగా మారుతున్న వివాదం..**

**గుట్టుగా విచారణ.. నివేదికను పైకి పంపని కమిటీ..**

**కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు అర్హులైన అభ్యర్థులు సన్నాహాలు..**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్**

అయితే... ఎంపికైన 24 మంది లో ఎందరు అర్హులన్నది ఇప్పుడు ఆ శాఖ ఉన్నతాధికారుల మెడకు చుట్టుకుం టున్న అంశం. లాబీయింగ్ లేదా ఆమ్యామ్యాయాల ద్వారా మెప్మాలో కొలువులు పొందిన వీరు ఇప్పుడు కొన్ని సందర్భాల్లో నోటి దురుసుతో కూడా విమర్శల పాలవుతున్నారు. ఆ విషయాన్ని అటు ఉంచితే.. అర్హులైన అభ్యర్థులు ఇప్పుడు ఏ విధంగా అనర్హులకు అవకాశాలు కల్పిస్తారని గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే పత్రికలలో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ఇదే నేపథ్యంలో అర్హులైన వారు బృందంగా ఏర్పడి వివిధ సందర్భాలలో ఫిర్యాదు చేశారు. చివరికి స్పందించిన విజయవాడ ఎండి కార్యాలయాధికారులు విచారణ చేయాలని కమిటీ అయితే వేశారు కానీ.. స్థానికంగా ఉన్న అధికారుల కమిటీ మాత్రం స్పష్టమైన నివేదికను పైకి పంపించకుండా కాలయాపన చేస్తోంది. దీంతో 2003 నుండి ఫిర్యాదులు చేస్తున్న పలువురు అర్హులు ఇక జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులకు న్యాయం చేయకుండా.. అవకాశం కల్పించడమే కాకుండా ఇప్పుడు వారికే కొమ్ము కాయడం పట్ల తీవ్ర చర్చనీయాంశమవుతుంది. ఇప్పటికైనా కమిటీ లోనే సభ్యులు పూర్తి విచారణ చేసి అసలు వాస్తవాలను పై అధికారులకు తెలియజేయకపోతే వారు కూడా బాధ్యులే.

## ఎంఈఓ నిర్లక్ష్యం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డిని వివరణ కోరగా.. వంట మనుషులు ఇంటి వద్ద నుండి చేసుకుని పెట్టినట్లు తెలిపారు. అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**గతంలోనూ విద్యార్థులతో పనులు చేయించిన వైనం..** మండల విద్యాశాఖ అధికారిగా మండలంలోని పాఠశాలల్లో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో పాటు అజమాయిషి చేయాల్సిన ఎంఈఓ నిర్లక్ష్య వైఖరి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలు పట్టాల్సిన చేతులతో సిమెంట్ పనులు చేయించారు. పాఠశాల ఆవరణలో విషపురుగుల బెడద ఉన్నప్పటికీ పిచ్చి మొక్కలను పీకించారు. ఇలాంటి పనులను విద్యార్థులతో చేయించడం ముమ్మాటికీ ఆక్షపణీయమే అయినప్పటికీ.. ఎంఈఓ ఉదాశీనత కారణంగా అందరూ కాకపోయినా అధిక శాతం ఉపాధ్యాయులు.. ప్రధానోపాధ్యాయుల పనితీరు తీవ్ర విమర్శల పాలవుతోంది.



**డిఈఓ చర్యలు తీసుకునేరా..?** వందరోజుల ప్రణాళిక అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంగా 46 మంది హెచ్ఎం లకు నోటీసులు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తీవ్ర విమర్శల పాలవుతూ.. వందరోజుల ప్రణాళిక పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పెద్దవడుగూరు మండల విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### తుదిదశలో పెనుకొండ-ధర్మవరం

# డబ్లింగ్ రైలుమార్గం పనులు..

-రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలోని పెనుకొండ-ధర్మవరం మధ్య జరుగుతున్న రైల్వే రెండో రైలు మార్గంపనులు తుదిదశలో ఉన్నాయని రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న తెలిపారు. అధికారిక పర్యటనలో భాగంగా ఆయన ఆదివారం హుబ్లీ డివిజన్ పర్యటనకువెళ్తూ మార్గమధ్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు రైల్వే డివిజన్ లో సైతం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సీనియర్ డిఇఇ కె.శ్రీనిభాస్ పలువురు అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ధర్మవరం- గుంతకల్లు-బళ్ళారి సెక్షన్ లో ప్రత్యేక రైలులో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ రైల్వే ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెంగళూరు-గుంతకల్లు-బళ్ళారిఅబ్రీశ్రీ మధ్య రైల్వే జరుగుతున్న అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

## శివాలయంలో అయ్యప్ప భక్త బృందానికి అన్నదానం



రామగిరి మేజర్ న్యూస్ ధర్మవరం గురుస్వామి విజయ్ కుమార్ ఆశీస్సులతో రామగిరి అయ్యప్ప భక్త బృందానికి రామగిరి మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రామగిరి కి చెందిన ఈడిగ బాలరాజు అన్నదానాన్ని నిర్వహించారు.

## మృతురాలి కుటుంబానికి సందా రాఘవ ఆర్థికసాయం




శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలం విశ్వనాథ పురానికి చెందిన రమీజా బేగం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి సందా రాఘవ,ఆయన సోదరుడు సందా రవి ఆర్థిక సహాయం అందజేశారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని విశ్వనాథపురానికి చెందిన షేక్ రమీజా బేగం గత రెండు నెలలుగా ఆరోగ్యం సరిగా లేక బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన విషయాన్ని తారక్ చేయూత ట్రస్ట్ ద్వారా తెలుసుకున్న టిడిపి నాయకులు సంధ రాఘవ, సందా రవి వారి సంఘ సభ్యులు ద్వారా పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి స్వగ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజేయడం జరిగింది. వృద్ధురాలు రమీజా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోసన చంద్ర మౌళి చట్టా లక్ష్మనారాయణ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 33,34వ వార్డు లో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టికి తీసుకుని వెళ్లగానే అక్కడ ఉన్న నాయకులు కలిసి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లగానే వెంటనే స్పందించి.. తక్షణమే అక్కడ బోర్లు వేయాలని కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కి ఆదేశించారు. దీంతో వార్డుల పరిధిలో ఒరు వేయగా పుష్కలంగా తాగునీరు పడినట్లు కాలనీవాసులు వార్డుల ప్రజలు తెలిపారు. వార్డుల ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో 33 వ వార్డు రమణనాయుడు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ ఖాన్, 34 నాయకులు రవి, నరసింహులు, కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో ఆ..సామి




కాంట్రవర్సీ లేకుండా రూ.కోట్లల్లో అవినీతి...

అనంత ఎంఈఓ లలో ఆయనే టాప్...

చిక్కడు.. దొరకడు.. కనబడడు.. ఎవరా ఎంఈఓ??

అనంత ఎంఈఓ లలోనే ఆయనే టాప్ అనేంతగా పేరు తెచ్చుకున్న ఈయన మాత్రం చిక్కడు.. దొరకడు.. కనబడడు.. మరి పాఠకులకు ఈయన ఎవరో నేటి దినపత్రిక సూర్య మరో కథనంలో క్షుణ్ణంగా తెలియజేస్తుంది.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

మండల విద్యాశాఖ అధికారుల బదిలీలు జరగక పుష్కరకాలం పైబడడంతో ఎక్కడికక్కడ పాతుకుపోయి మండలాధీశులుగా చలామణి.. కాదు కాదు చెలరేగిపోతున్న కొందరి మండల విద్యాశాఖ అధికారుల అవినీతి డొంకను కదిలిస్తే.. అక్రమాల పుట్టలు అవాక్కయ్యేలా చేస్తున్నాయి. ఎంఈఓ ల అవినీతి అక్రమార్జనలో అందరిని ఒకే గాటికి కట్టేయలేం. నిజాయితీగల మండల విద్యాశాఖ అధికారులు కూడా లేకపోలేదు. అయితే వారి సంఖ్య అల్పమే. ఇక మిగిలిన వారి గురించి నేటి దినపత్రిక సూర్య పరిశోధన మొదలుపెట్టగా విస్తుబోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ వ్యవహారంలో విద్యా శాఖలో ఆ.. సామి ఎవరన్నదే ఇక్కడ విద్యాశాఖ వర్గాలను కూడా ఆలోచించేలా చేస్తున్నాయి. ఆఫ్ కోర్స్.. ఆసామి గురించి చాలామందికి తెలిసినప్పటికీ.. ఆయన కోట్లల్లో చేసిన అవినీతి మాత్రం ఎక్కడ కాంట్రవర్సీ కాకుండా చేయడమే ఆ ఎంఈఓ ప్రత్యేకత. అత్యధిక పాఠశాలలు తన పరిధిలో ఉండడంతో ఏడాదికి రెండుసార్లు మామూళ్లతోనే అవినీతి మేడలు నిర్మించేశారు. అభివృద్ధిలో కాకుండా అవినీతిలో పోటీపడుతున్న కొందరు ఎంఈఓ లకు ఈయనను చేరుకోవడమే టార్గెట్ అంటే నమ్ముతారా..? ఔను.. ఇది నిష్టుర సత్యం. అనంత ఎంఈఓ లలోనే ఆయనే టాప్ అనేంతగా పేరు తెచ్చుకున్న ఈయన మాత్రం చిక్కడు.. దొరకడు.. కనబడడు.. మరి పాఠకులకు ఈయన ఎవరో నేటి దినపత్రిక సూర్య మరో కథనంలో క్షుణ్ణంగా తెలియజేస్తుంది.

# చంద్రబాబుతోనే మహిళా సాధికారత సాధ్యం

-మహిళా సంఘాల చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళా సాధికారత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టణంలోని లక్ష్మిబజారు నుండి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు వెలుగు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మా డబ్బులు- మా లెక్కలు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీలో వెలుగు ఏపీఎం గోవిందప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జీవనోపాదుల డీపీఎం గంగాధరతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజి రుణాలకు సంబంధించిన రూ. 132.61 కోట్లు, స్త్రీనిధి రుణాలకు సంబంధించిన రూ. 27.89 కోట్లు, రైతు ఉత్పత్తి దారులకు బ్యాంకులు ఇచ్చిన రుణాలు రూ. 1.52 కోట్లు, మొత్తం రూ. 162.25 కోట్ల చెక్కులను ఆయన మహిళా సంఘసభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించాలనే తలంపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసారన్నారు. తదనంతరమే మహిళల్లో ఆర్థిక విప్లవానికి నాంది పలికినట్లయిందని పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో పొదుపు సంఘాలకు ఏడాదిలో సుమారు రూ.2 వందల కోట్ల ఆర్థిక సాయం అందించిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళామణులు సద్వినియోగం చేసుకుంటే ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రతి మహిళ తనకు ప్రభుత్వం నుండి అందిన డబ్బు, ఖర్చు (మా డబ్బు- మా లెక్కల) వివరాలు యాప్ ద్వారా మీ మొబైల్ లోనే తెలుసుకోవచ్చన్నారు. తద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చన్నారు. స్వయం సమృద్ధి దిశగా మహిళలు మరింత ముందడుగు వేసి పురుషుల కంటే ఎక్కువగా ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి రాయదుర్గం, డి.హీరేహాళ్ మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, పాటిల్ మోహన్ రెడ్డి, నాయకులు టంకశాల హనుమంతు, కడ్డిపుడి మాబు, జిలాన్, తిప్పేస్వామి, ఆనంద్ , జుంజురాంపల్లి వీరేష్, మల్లికార్జున, కౌన్సిలర్లు ప్రశాంతి, బళ్లారి జ్యోతి, బండి భారతి తో పాటు రాయదుర్గం మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పావతి, ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు, ఆనిమేటర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఏ పీ ఎల్ సి చైర్మన్ కొయ్యే మోసెస్ రాజు ధర్మవరం రాక

-నేటి నుంచి మూడు రోజులపాటు మకాం.



ధర్మవరం జనవరి 4 మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రానున్నారు. సోమవారం నుంచి 3 రోజులపాటు ధర్మవరంలోని ఉంటున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు హైదరాబాదులో బయలుదేరి రోడ్డు మార్గాన ఒంటిగంటకు ధర్మవరం చేరుకుంటారు. 7 వ తేదీ ఉదయం 8 గంటలకు తిరిగి విజయవాడకు రోడ్డు మార్గాన వెళ్ళనున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రభుత్వ గెస్ట్ హౌస్ నందు విడిది చేయనున్నారు. అయితే ధర్మవరంలోనే ఉంటూ ఏ ఏ కార్యక్రమాల్లో పాల్గొంటారో తెలియాల్సి ఉంది.

# రైతు సమస్యల పరిష్కారమే మీ తొలి ప్రాధాన్యత కావాలి

**నూతన జేడీఏ, విద్యుత్ శాఖ ఎస్ఈలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**నూతన ఆశావర్కర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సునీత**





రామగిరి మేజర్ న్యూస్ :రైతు సమస్యల పరిష్కారమే మీ తొలి ప్రధాన్యత కావాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేడీఏ, విద్యుత్ శాఖ ఎస్ఈలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా నియమింపబడిన రవి కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ గా నియమింపబడిన మోసెస్ ఎమ్మెల్యేతో మర్యాద పూర్వకంగా రామగిరి మండలం వెంకటాపురంలో భేటి అయ్యారు. అనంతపురం జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని వ్యవసాయ పరిస్థితులు, అలాగే శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న మూడు మండలాల్లో విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా వ్యవసాయ పరంగా రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. పంటల విషయంలో ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా చొరవ చూపాలన్నారు. రైతులంతా ఒకే రకం పంటలు వేయకుండా ముందస్తుగా అవగాహన కల్పించాలని జేడీఏకు సూచించారు. మరోవైపు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ఈ మోసెస్ కు చెప్పారు. పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు, విద్యుత్ సరఫరా విషయంలో జరుగుతున్న అంతరాయం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు ఆశా వర్కర్లుగా నియమితులైన వారికి ఎమ్మెల్యే సునీత నియామక పత్రాలు అందజేశారు. రామగిరి మండలం పేరూరు పీ.హెచ్.సి, ఎం.సిపల్లి సచివాలయం పరిధిలో గరిమేకలపల్లి గ్రామానికి చెందిన పూర్ణిమకు, కనగానపల్లి మండలం పీ.హెచ్.సి, సచివాలయం పరిధిలో కనగానపల్లి గ్రామానికి చెందిన సాకే వెన్నెలకు, చెన్నేకొత్తపల్లి మండలం తూముచర్ల గ్రామానికి చెందిన బోయ సంగీతకు నియామక పత్రాలు ఇచ్చారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని.. క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.

# నిద్రమత్తులో ధర్మవరం మున్సిపల్,రెవెన్యూ యంత్రాంగం

**- వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ కమర్షియల్ స్థలాలు కబ్జా**
**- రిజర్వ్ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి విచ్చలవిడిగా దోపిడి**
**- విలేఖరుల సమావేశంలో ధ్వజమెత్తిన టీడీపీ నాయకులు**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వం హయాంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ రెవెన్యూ కమర్షియల్ స్థలాలను కబ్జా చేసి కమర్షియల్ బిల్డింగులు కట్టి విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, పురుషోత్తం గౌడ్ లు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎక్కడపడితే అక్కడ కోట్ల రూపాయలు విలువచేసే మున్సిపల్,రెవెన్యూ స్థలాలను కబ్జా చేశారని వాటిపై ఎన్నిసార్లు మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోవడంలో మున్సిపల్,రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని తీవ్రస్థాయిలో తెదేపా నాయకులు మండిపడ్డారు. ఎర్రగుంట సర్కిల్లో గల 626 సర్వేనెంబర్ లో మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని పెద్ద ఎత్తున స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధి, మరియు కొంతమంది వైసీపీ నాయకులు కబ్జా చేసి నిషేధిత భూమిని తమ అధికార దర్పంతో రిజిస్టర్ చేయించుకుని కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మించారన్నారు. తక్షణమే మున్సిపల్ రిజర్వుడ్ స్థలాల్లో నిర్మించిన కమర్షియల్ భవనాలను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం తీసుకోవాలని తెదేపా నాయకులు రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్థసారథినగర్ 25వ వార్డులో స్థానిక ప్రజాప్రతినిధి మున్సిపల్ రిజర్వుడు స్థలాన్ని కబ్జా చేసిన విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి,రెవెన్యూ అధికారుల దృష్టికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, నారాలోకేష్ బాబు దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయితే స్థానికంగా ఉన్నటువంటి అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని వారు పేర్కొన్నారు. తక్షణమే ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడిన రెవెన్యూ,మున్సిపల్ రిజర్వుడు స్థలాలను వెంటనే స్వాధీన పరచుకోవాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. వైసీపీ నాయకుల కబంధ హస్తాలలో ఉన్న రెవెన్యూ,మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, కొత్తపేట రహీమ్, భారత్ కూల్ డ్రింక్స్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి తోపుడు బండి అందజేత





తాడిమర్రి మేజర్ న్యూస్ బీ- మండల పరిధిలోని మేడిమేకలపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు కుల్లాయప్పకు తోపుడు బండిని అందజేశారు. పుట్టపర్తి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సూర్యనారాయణ మానవతా దృక్పథంతో ఈ తోపుడు బండిని అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమం మేడిమేకలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడిమేకలపల్లి ఆదినారాయణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఉపాధి కోసం ఇబ్బందులు పడుతున్న దివ్యాంగుడు కుల్లాయప్పకు తోపుడు బండి ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆదినారాయణ చౌదరి మాట్లాడుతూ, దివ్యాంగులకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుల్లాయప్ప జీవనోపాధికి ఈ తోపుడు బండి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆయన అన్నారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సూర్యనారాయణను అభినందించారు. దివ్యాంగుడికి తోపుడు బండి అందడంతో కుల్లాయప్ప ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దేవినేని ధర్మ తేజ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-ఐపార్సపల్లి రఘు**

కంబదూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో రేపటి రోజు నుంచి జరగనున్న శ్రీ దేవమ్మ దేవి దేవర మహోత్సవ ఏర్పాట్లలో ఉన్న టీడీపీ యువ నాయకులు దేవినేని ధర్మతేజకు దేవినేని నవీన్, దేవినేని అవినాష్ ని ఐపార్శల్లి రఘు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వెంకటేష్, మారుతి కాన్వెంట్ లింగ, సురేంద్ర, కొండాపురం సర్పంచ్ లాల్ కృష్ణ, జెల్లి పల్లి మల్లారెడ్డి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 18నెలల్లో రూ.7.50కోట్లు సాయం చేశాం

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**



**చెన్నెకొత్తపల్లి మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్యమంత్రి సహాయనిది, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు, 32లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 2 ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున వైద్యానికి సాయం చేసిన పరిస్థితి లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## పండుగల విశిష్టత బాలలు తెలుసుకోవాలి



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రతి ఏటా మన తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో పండుగలను చేసుకుంటాం. ప్రతి పండుగకు ఒక విశిష్టత ఉంటుంది. అది బాలలందరూ తెలుసుకోవాలని బాలల సంఘాల కోఆర్డినేటర్ రామన్న తెలిపారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం స్థానిక అనంత శక్తి సొసైటీ ప్రాంగణంలోని పిల్లలు మరియు యువత వనరుల కేంద్ర ఆవరణంలో (సివైఆర్సి) బాలల సంఘాల పిల్లలకు ముగ్గుల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలాంటి సంస్కృతి పండుగ విశిష్టతలు ఔన్నత్వం బాలలు తెలుసుకోవాలని రామన్న అన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం చాలా మంచిదని అనంత శక్తి సొసైటీ అధ్యక్షులు సుశీలమ్మ తెలిపారు. పిల్లలందరూ గెలుపోటములకు అతీతంగా పండుగను స్నేహపూర్వకంగా జరుపుకోవాలని సేంద్రియ వ్యవసాయ కార్యకర్త నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆటలు, పాటలు, ముగ్గుల ప్రదర్శనలు కోలాహలంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గంగప్ప, ఆనంద్ విశ్వనాథ్, నందిని, భారతి, శిరీష, యువత లీడర్ అయినా లయ, బాలల సంఘాల పిల్లలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్..

**- రౌడీ షీటర్ లందరూ చట్ట పరిధిలోనే జీవించాలి.**
**- టూ టౌన్ సిఐ రెడ్డప్ప.**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీలకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప కౌన్సిలింగ్ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రౌడీలుగా ఉన్న మీరు ఇల్లీగల్ యాక్టివిటీస్ లో పాల్పడిన, ఏదైనా నేరాలు చేయడానికి కుట్రలు చేసిన, వెనక ఉండి ప్రోత్సహించిన, మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతుందని వారు హెచ్చరించారు. అంతేకాకుండా ఆరు నెలల లోపల రెండు లేదా అంతకన్నా ఎక్కువ కేసులు నమోదైతే వారిపైన పీడీ యాక్ట్ చట్టం కింద జైలుకు పంపడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్స్టెర్మెంట్కు ప్రతిపాదనలు చేస్తూ జిల్లా బహిష్కరణ చేయడానికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. కావున రౌడీ షీటర్ లందరూ కూడా చట్టపరిధిలోనే జీవించాలని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని సుఖవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# వందమంది రైల్వే సిబ్బందికి బోర్డు జాతీయ అవార్డులు..

## - 9న రైల్వే 70వ వారోత్సవాలలో రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధానం...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: భారతీయ రైల్వేలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలు ప్రదర్శించిన వందమంది రైల్వే సిబ్బందికి రైల్వేబోర్డు జాతీయ అవార్డులు దక్కాయి. ఇందులో దక్షణ మధ్య రైల్వే జోన్ నుండి ఏడుగురు ఎంపికయ్యారు. భారతీయ రైల్వే 70వ వారోత్సవాల సందర్భంగా రైల్వేశాఖ దేశవ్యాప్తంగా మొత్తం వంద మంది రైల్వే సిబ్బందికి ః అతి విశిష్ట రైల్ సేవ పురస్కార్ ః అవార్డులను ప్రకటించింది. ఈనెల 09న ఢిల్లీలోని ద్వారకా లో గల ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎక్స్ పో సెంటర్ లో జరిగే రైల్వే వారోత్సవాల కార్యక్రమంలో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ అవార్డు గ్రహీతలకు ఈపురస్కారాలను అందజేస్తారు. దక్షణ మధ్య రైల్వేలో అబశ్రీశ్రీమెయిల్/ఎక్స్ ప్రెస్ ట్రైన్ మేనేజర్ గా పనిచేస్తున్న సిహెచ్ మహేష్ బాబు, డిసిఎంగా పనిచేస్తున్న విశాల్ అర్జున్, డిస్ టిఇ గా పనిచేస్తున్న రమేష్ కమ్ముల, వర్క్ షాప్ జేఇ గా పనిచేస్తున్న జి.ఆర్.ఎ.శ్రావంతి, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న నెల్లిభాను సూర్యప్రకాష్, చీఫ్ కమర్షియల్ కమ్ రిజర్వేషన్ ఎస్ తిరుమళై కుమార్, సీనియర్ డి పి ఓ గా పనిచేస్తున్న అనురాగ్ వాధ్వాలతో పాటు దేశవ్యాప్తంగామరో93 మందితోకలిపి మొత్తం వందమంది రైల్వే సిబ్బందికి రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈఉత్తమ పురస్కారాలను అందజేస్తారు.

## భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకాన్ని ప్రశంసించిన ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: గుంటూరు మూడవ ప్రపంచ మహాసభల్లో పాల్గొన్న శాసన సభాధిపతి, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు భారతీయ ముస్లిం లెజెండ్స్ భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్ర పుస్తకాన్ని పరిశీలన చేశారు. ఈ పుస్తక రచయిత సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు పుస్తకాన్ని పరిశీలన చేసి భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశ భక్తుల పాత్రను కొనియాడుతూ పుస్తక రచయిత సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ను ప్రశంసించారు.

## గుడిబండలో ఉచిత వైద్య శిబిరం



గుడిబండ మేజర్ న్యూస్:- గుడిబండ మండలం హిందూపురం బాలాజీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు వైద్య శిబిరంలో మోకాలు నొప్పి,కీళ్ల నొప్పులు, వెన్ను నొప్పి, భుజం నొప్పి మరిన్ని నొప్పులకు బిపి అన్ని పరీక్షలు చేసి పరీక్ష నిర్వహించి తర్వాత వారికి పేషంట్ సంబంధించిన పరీక్ష డాక్యుమెంట్స్ ద్వారా డాక్టర్ సంప్రదించి తరువాత పరీక్షను బట్టి పేషెంట్ కు కావలసిన నాణ్యమైన మందులు ఇచ్చారు,హిందూపురం బాలాజీ మల్టీస్ స్పెషలిస్ట్ హాస్పిటల్ డాక్టర్,కు నర్సులు మరియు వారి సిబ్బంది కి గుడిబండ ప్రజల తరపున అభినందనలు తెలిపారు.

## ఎల్ఆర్జీ పబ్లిక్ స్కూల్లో షోటోకాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు విజయవంతం





హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : ఎల్ఆర్జీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం షోటోకాన్ కరాటే డో ఆధ్వర్యంగా బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. మొత్తం 72 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షల్లో శారీరక నైపుణ్యాలు, క్రమశిక్షణ ప్రదర్శించి తమ స్థాయి బెల్టులు సాధించారు.ప్రధాన అతిథిగా స్కూల్ ప్రిన్సిపల్ భారతి, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల కృషి, సామర్థ్యాన్ని అభినందించారు. షోటోకాన్ కరాటే డో చీఫ్ ఎగ్జామినర్ షిహాన్ పి.రఫీక్ అహ్మద్ పరీక్షలను సమగ్రంగా పర్యవేక్షించారు. సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు రియాజ్ బాషా, ప్రవీణ్ కుమార్, సాదిక్, శివా కీలక పాత్ర పోషించారు.గ్రేడింగ్ ఫలితాలు ఇలా ఉన్నాయి. బ్లాక్ బెల్ట్: 1,బ్రౌన్ బెల్ట్ (1వ స్థాయి): 3,గ్రీన్ బెల్ట్: 19,ఆరెంజ్ బెల్ట్: 20,యెల్లో బెల్ట్: 31,డిప్లొమా సర్టిఫికెట్: 2 అందజేశారు. ఈ కార్యక్రమం లో మాట్లాడిన భారతి , కరాటే వంటి క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, శారీరక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని, శారీరక మానసిక ఎదుగుదలకు ఇవి ముఖ్యమని గుర్తు చేశారు. విద్యార్థుల కృషి, శ్రమ, ఉత్సాహం ఈ విజయానికి మూలం అని పేర్కొన్నారు. స్కూల్ అకౌంటెంట్ దీప్తి , ఎస్టేట్ మేనేజర్ రాజేష్ కూడా పాల్గొని అభినందాలు తెలిపారు.ఈ పరీక్షలు హిందూపురం క్రీడా అభివృద్ధికి కొత్త ప్రేరణగా నిలిచాయి.



## హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి..

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా 10 న శనివారం స్థానిక లక్ష్మీపురం బస్తీ నందు బాలాజీ దేవాలయం ప్రాంగణం నందు హిందూ సమ్మేళనం నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. అనంతరం కరపత్రాలను ఆదివారం దేవాలయ ప్రాంగణం నందు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో భగవద్ భక్తులు మహిళలు యువత సకుటుంబంగా విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక హిందూ పెద్దలు వెంకటరాముడు, మార్కండేయులు, పార్థసారథి, నాగరాజు , దుర్గనవీన్ , కృష్ణ గౌడ్ , నాగరాజు, ఆదినారాయణప్ప, రవిశంకర్, బైరిశెట్టి ,శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 04: మండల పరిధిలోని హాలుకూరు గ్రామం నందు చెరువులో నుండి పంట పొలాలకు ట్రాక్టర్ ద్వారా మట్టితోలే పనుల్లో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ నవీన్ కుమార్(29) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడ మృతి చెందిన సంఘటన చోటుచేసుకొంది. ఘటన స్థలానికి అమరాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇషాక్ బాషా చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్య మరియు పిల్లలు లేరని సమాచారం అలానే స్థానిక స్టేషన్కు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ ఇషాక్ బాషా తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి సంతాపం




అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హాలుకూరు గ్రామపంచాయతీ గ్రామ పంచాయతీ చిట్టి నడుకు గ్రామం నందు వైయస్సార్సీపి మండల జాయింట్ సెక్రెటరీ మనోహర్ వాళ్ళ అవ్వ మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న అమరాపురం సర్పంచ్ వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మరియు తన సన్నిహితంతో కలిసి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులకు ప్రగాఢ సంతాపం తెలియజేశామని ఆయన తెలిపారు.

## నేటి నుంచి మండల వ్యాప్తంగా గ్రామ సభలు

### ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం రూరల్ జనవరి 4 మేజర్ న్యూస్ వికసిత భారత్ గ్రామ గ్రామ్ యాక్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ధర్మవరం గ్రామీణ మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు జనవరి 5వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక గ్రామ సభల ద్వారా,గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతా పనుల గుర్తింపు ఉంటుందని,ప్రభుత్వ పథకాల అమలు స్థితి సమీక్ష,గ్రామ స్థాయిలో మౌలిక వసతుల అవసరాల అంచనా,ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాల సేకరణ ఉంటుందన్నారు. అంతేకాకుండా గ్రామ సభల ద్వారా పారదర్శకత , ప్రజాస్వామ్య పాలనకు బలం చేకూర్చడం జరుగుతుందన్నారు.125 రోజుల ప్రత్యేక కార్యక్రమంగా అమలవుతున్న ఈ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామాభివృద్ధికి తమ సహకారం అందించాలని వారి కోరారు.ప్రతి గ్రామంలో నిర్ణీత తేదీలలో గ్రామ సభలు నిర్వహించబడతాయి అని, సంబంధిత గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలే కేంద్రబిందువుగా సాగుతున్న వికసిత్ భారత్ ఉ గ్రామ గ్రామ్ యాక్ట్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను సన్మానించిన చోళ సముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి, వడ్డే రాజు



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం జయపురం గ్రామ సమీపంలో మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా మధ్యలోనే ఆగిపోయిన పంప్ హౌస్ ను పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూ చోళ సముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి వడ్డే రాజు ఆహ్వానించారు.

## పుట్టపర్తి సమీపంలో వ్యక్తి దారుణ హత్య..

### హంద్రీనీవా కాలువలో మృతదేహం లభ్యం



పుట్టపర్తి, మేజర్ న్యూస్: - పుట్టపర్తి మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామం వైపు వెళ్లే హంద్రీనీవా కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. కొత్తచెరువు మండలం తిప్పా బట్లపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తిని గుర్తుతెలియని వారు దారుణంగా హత్య చేసి కాలువలో పడివేశారు. మృతుడి తల్లి మాదినేని నాగరత్నమ్మ ఫిర్యాదు మేరకు పుట్టపర్తి అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమారుడు మహేష్ బెంగళూరు నందు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడని, కొంతకాలం నుంచి ఇంటి వద్దనే కంపెనీ వర్క్ చేస్తున్నాడన్నారు. కాగా ఈ నెల 1వ తేదీ మరకుంటపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అనే యువకుడికి తన కుమారుడు మహేష్ మధ్య గొడవ జరిగిందని, ఈ విషయంలో లోకేష్ కొత్తచెరువు పోలీస్ స్టేషన్ నందు తన కుమారుడు మహేష్ పై ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. కొత్తచెరువు పోలీసులు బైండోవర్ చేయించుకొని తన కుమారుడిని ఇంటికి పంపారన్నారు. మూడవ తేదీ తన కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించలేదన్నారు. నాలుగో తేదీ ఉదయం నా మరిది కుమారుడు చైతన్య ఫోన్ చేసి మహేష్ ను గుర్తు తెలియని వారు దారుణంగా చంపి కాలువలో పడి వేశారని సమాచారం ఇచ్చారన్నారు. మృతి చెందిన తన కుమారుడు మహేష్ శరీరం పై ఎక్కువగా గాయాలు ఉన్నాయని, తన కుమారుడిని హత్య చేసి కాలువలో పడి వేసారన్నారు. ఈ ఘటనపై మృతుడు మహేష్ తల్లి నాగరత్నమ్మ పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. తన కుమారుడు మృతికి తలమర్ల మారుతి రెడ్డితో పాటు కిషోర్, లోకేష్, బాలమిత్ర కారణమని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. పుట్టపర్తి అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండకు తరలించారు.




- తప్పుడు నివేదికతో కలెక్టర్‌కు టోకరా
- మోసగానికి జెడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవో సహకారం
- మొదట పదోన్నతులు తరువాతే అకౌంట్ టెస్ట్ పాసటా..
- పదోన్నతుల్లో నష్టపోయిన ఎందరో ఉద్యోగులు
- టెన్త్ టీసీ, మార్క్స్ కార్డులో జనన తేదీ వేరువేరుగా

# చీటర్!

అతను దొంగ. తన విద్యార్హతలో ఆది నుండి తప్పులే. ఇక పదోన్నతులా పాసు కావాల్సిన పరీక్ష పాస్ కాకుండానే అడ్డంగా పొందేశాడు. పాలకుల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఏ ఏటికి ఆయేడు తప్పించుకుంటూ ఏకంగా డిప్యూటీ ఎంపీడీవో అయిపోయాడు.



అప్పటి వైసిపి నాయకులతో కలిసి ఓ కార్యక్రమంలో ఇలా షేక్షవలి

పత్రికల్లో కథనాలు రావడం జిల్లా కలెక్టర్ గా ఎవరన్నా విచారణ ఆదేశాలు ఎన్ని జారీ చేసిన ఇతగాడు అందునుండి తప్పించుకోవ డంలో నిష్ణాతుడు. ఏకంగా తన ఎస్ఆర్ ను ( సర్వీస్ రిజిస్టర్ ను ) తన వద్దనే ఉంచుకొని అందులో తనకు అనుకూలంగా రాసుకుంటూ అధికారులతో సంతకాలు పెట్టించుకోవడంలో దిట్ట. అడ్డదిడ్డంగా ఉద్యోగంలో ఎదిగిన ఇతనిపై ఏకంగా ఈసారి నిజాయితీ ఐఏఎస్ అయిన జిల్లా కలెక్టర్ ఓ ఆనందుకు కొందరు పాత్రికేయులు, సంఘాల నాయకులు ఆధారాలతో కూడిన పత్రాలు సమర్పిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించే సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు.

- బోగస్ విద్యార్హత పత్రాలను సక్రమమంటూ సమర్థిస్తున్న జడ్పీ అధికారులు
- న్యాయం కోసం న్యాయస్థానం దిశగా పలువురి అడుగులు
- ఇది అడ్డంగా ఎదిగిన డిప్యూటీ ఎంపీడీవో షేక్షవలి తీరు




జిల్లా కలెక్టర్కు తప్పుడు నివేదిక ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్న సీఈఓ డిప్యూటీ సిఈఓ

**అనంతపురం, మేజర్ న్యూస్**

అందుకు స్పందించిన కలెక్టర్ మళ్లీ విచారణకు ఆదేశించారు అయితే విచారణ అధికారులు జిల్లా పరిషత్ సీఈఓ,డిప్యూటీ సీఈవో లే కావడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. డిప్యూటీ ఎంపీడీవో గా ఎదిగిన షేక్షవలి పదవ తరగతి టిసి, మార్క్స్ కార్డులో జనన ధ్రువీకరణ తేదీ తప్పుగా ఉండడం, 10వ తరగతి టీసీ పక్కా ఫేక్ అయినా( ఆ సంవత్సరంలో ఆ విధంగా ఉండదు టీసీ ) ఆ విషయం జడ్పీ అధికారులు బయట పెట్టకపోవడం విశేషం. ఇదే కాక అకౌంట్ టెస్టు ఒకటి 2017లో షేక్షవలి పాస్ అయ్యాడని చెబుతున్నారు. అయితే 2017లో అకౌంటిస్ట్ పాసైన షేక్షవలి కి ఏ విధంగా ఇతర ఉద్యోగుల కంటే ముందుగా పదోన్నతులు ఇచ్చారు అన్న విషయం మాత్రం అక్కడి ఉన్నతాధికారులు దాపరికం చేయడం చూస్తే ఏ మేరకు పైసలు పైరవీలు జరిగాయో అర్థం చేసుకోవచ్చు. ఇలా అడ్డదిడ్డంగా షేక్షవల్లి పదోన్నతులు పొందడం వల్ల ఎందరో న్యాయపరమైన ఉద్యోగులు అంతా కూడా తమ పదోన్నతులు కోల్పోయి ఎంతో నష్టపోయారు. అయితే అడ్డదిడ్డంగా తప్పుడు ధృవీకరణ పత్రాలు పెట్టుకుని వచ్చిన షేక్షవలి మాత్రం డిప్యూటీ ఎంపీడీవో కావడం పైనే సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సీఈవో, డిప్యూటీ సిఈవో ఇద్దరు బాధ్యులే అసలే అతను తప్పుడు ఉద్యోగి. అలాంటి తప్పుడు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకున్న అలాంటి ఉద్యోగికి పదోన్నతిలో కట్టడి చేయాల్సిన సీఈఓ డిప్యూటీ సిఈవో లు మరింత ప్రోత్సహించి డిప్యూటీ ఎంపీడీవో గా ఎంపిక చేయడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీన్ని పట్టి షేక్షవలి పై చర్యలు తీసుకుంటే అందులో సీఈఓ డిప్యూటీ సీఈవోలు కూడా ఒకరకంగా బాధ్యులు అవుతారని స్పష్టంగా తెలుస్తుంది. అందువల్లేనట అడ్డదారిలో పదోన్నతులు పొందిన షేక్షవలిని వీరు కాపాడుతున్నారని తెలుస్తోంది. ఏదేమైనా జిల్లా కలెక్టర్ మరింత చొరవ చూపి ఇలాంటి ప్రభుత్వ దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### కలెక్టర్ షేక్షవలి సర్వీస్ రిజిస్టర్ పరిశీలించాలి

– పలు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా పరిషత్‌లోని డిప్యూటీ ఎంపీడీవో గా అడ్డదిడ్డంగా పదోన్నతులు పొందిన షేక్షవలి కి సంబంధించిన సర్వీస్ రిజిస్టర్ ను క్షణ్ణంగా పరిశీలిస్తే అతను దొంగ, దొర అన్నది స్పష్టంగా తేలి పోతుందని పలు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. ఇలాంటి ప్రభుత్వ దొంగలపై కఠిన చర్యలు తీసుకొని పక్షంలో దశల వారి ఆందోళనకు సైతం శ్రీకారం చుడతామని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


Departmental Test
passed the Account Test for the employees of Local Bodies paper-I
held on 7-12-1991 ...
No. 22411 Vide Supplement to part-I of
The AP Gazette published by the authority
No. 41-A Hyderabad Date: 19-11-1992. He has
passed Account Test in the Cadre of Lab Asst.
Dy. Chief Executive Officer
Zilla Praja Parishad ANANTAPUR

షేక్షవలి సర్వీస్ సిస్టర్ లో స్పష్టంగా ఇలా

## శ్రీకృష్ణదేవరాయ అంతర్ కళాశాలల ఓవరాల్ ఛాంపియన్ ఆర్ట్స్ కళాశాల

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీల రెండవ రోజు ముగిసింది. పురుషుల విభాగము లో 200 మీటర్ల పరుగు పందెం లో జి. మధు నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి ,సి మహేష్ బాబు ఆర్ట్స్ కాలేజ్, అనంతపూర్, ఎం పవన్ కుమార్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, 1500 మీటర్ల పరుగుపందెంలో బి. గురు రవితేజ పి వి కే డిగ్రీ కాలేజ్ , యోగేంద్ర , బి పురుషోత్తం ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, పదివేల మీటర్ల పరుగు లో సి. వంశీ ,డి రాజ వర్ధన్ ఎస్ ఎస్ బి ఎన్ , సి దిలీప్ కుమార్ ఆర్ట్స్ కళాశాల అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సంపాదించారు. డిస్క్ త్రో లో నందు కే నవీన్ కుమార్ సప్తగిరి హిందూపూర్, ఎస్ జయరాం నాయక్, ఆర్ అశోక్ నాయక్ ఆర్ట్స్ కాలేజ్, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, ట్రిపుల్ జంప్ నందు శ్రీ వేణు ఎస్కే యూనివర్సిటీ, ఎస్ జయరాం నాయక్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఎం నంద కిషోర్ ఎస్ వి డిగ్రీ కళాశాల అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. 4-400 మీటర్స్ రిలే లో ఎస్ కే యూనివర్సిటీ ప్రథమ స్థానం, ఎస్ఎస్బిఎన్ ద్వితీయ, ఎస్ కే పి డిగ్రీ కాలేజ్ గుంతకల్ తృతీయ స్థానాలు సాధించారు. మహిళల విభాగము 200 మీటర్ల పరుగు పందెం లో ఈ. భార్గవి ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, వై హర్షిపాషాను ఎస్కే యూనివర్సిటీ, టీ శారద ఎస్కే యూనివర్సిటీ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు 1500 మీటర్ల పరుగు పందెం లో సి. రాధా ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఆర్ దీపిక ఎస్ కే పి డిగ్రీ కాలేజ్ గుంతకల్ , ఎం సౌమ్య ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు , పదివేల మీటర్ల పరుగు లో బి రాజ్యలక్ష్మి ఆర్ట్స్ కాలేజ్, అనంతపూర్, ఎన్ ప్రమీల జి స్వప్న ఎస్ కే పి డిగ్రీ కళాశాల గుంతకల్, ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు, డిస్కస్ నందు వి నవ్య శ్రీ, ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, బి మాలాశ్రీ ఎస్వి డిగ్రీ కళాశాల అనంతపూర్, జి ఉషశ్రీ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ ప్రథమ దృతీయ తృతీయ స్థానాలు, 4-400 మీటర్స్ ఎస్ ఎస్ బి ఎన్ అనంతపూర్ , ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఎస్ కే పి డిగ్రీ కాలేజ్ గుంతకల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల గేమ్స్ చాంపియన్షిప్ ను 112 పాయింట్లతో ఆర్ట్స్ కళాశాల కైవసం చేసుకుందిఅబశ్రీశ్రీ. అథ్లెటిక్స్ విభాగము లో పురుషుల విభాగములో 54 పాయింట్లు, స్త్రీల విభాగము నందు 58 పాయింట్లతో మొత్తం 112 పాయింట్లు ఛాంపియన్షిప్ ను ఆర్ట్స్ కళాశాల జట్టు కైవసం చేసుకుంది , ఇదే కాకుండా ఆల్ రౌండ్ ఛాంపియన్షిప్ ని 172 పాయింట్లు ఆర్ట్స్ కళాశాల, అనంతపురం కైవసం చేసుకుంది. ఈ బహుమతులను సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ బి. జె సి మేడం గారు , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవులు, ఫిజికల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్ , శత్రుఘ్న, నగేష్ నాయక్ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు శాశ్వత నిధి.

-ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ.



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : ఆపద సమయంలో పార్టీకి అండగా నిలిచి వీరోచితంగా పోరాడిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఎన్ని దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెట్టినా వేటికి బెదరక విరోచితంగా పోరాడారని కొనియాడారు. అధికారంలోకి రావడానికి పనిచేసిన వారందరినీ తప్పక పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు ఇబ్బందులు పడుతున్న అనేకమంది కార్యకర్తలకు వ్యక్తిగతంగా కొంతవరకు సాయం చేస్తూ. అయితే ఇది చాలదని, చేయాల్సింది చాలా ఉందన్నారు. పార్టీకి పనిచేసే ఇబ్బందులు పడుతున్న కార్యకర్తను ఆదుకోదానికి శాశ్విత ప్రతిపాదికన కార్యకర్తల సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని ఉందన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. పార్టీకి సేవ చేసిన వారిని ఏనాడు పార్టీ, తాను మర్చిపోమని హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 96508 గృహాలు ఉండగా 93115 ఇండ్లకు నేరుగా పార్టీ కార్యకర్తలు వెళ్లి సుపరిపాలన గురించి తెలియజేయడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ప్రభుత్వ పాలన గురించి మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసిన 109 మంది ఉత్తమ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీ చేసిన ఇన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించేలా కలసి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, క్లస్టరుల ఉప్పర ఆనంద రాజు,పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, సిద్ధప్ప, లాలేప్ప ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో ఉంది : ప్రశంసా పత్రాలు అందిస్తున్న కాలువ శ్రీనివాసులు

# శాస్త్రీయ ఆలోచనా విధానంతో ముందుకెళ్దాం..

**- జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: శాస్త్రీయ ఆలోచనా విధానంతో ముందుకెళ్లినప్పుడే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక స్పందన హాస్పిటల్ లో జెవివి ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలంటే దాని పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు . ఆ లక్ష్యంతో పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం లో, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. మార్పు విద్యార్థుల నుంచే మొదలవ్వాలని, ఇందుకు పాఠశాలల్లో జెవివి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ సైన్స్ సంబంధ అంశాలతో ప్రతీ సంవత్సరం జనవిజ్ఞాన వేదిక రూపొందిస్తున్న క్యాలెండర్ చాలా ప్రాచుర్యం పొందిందన్నారు.జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ మిగతా క్యాలెండర్లకంటే భిన్నమైనదని ఇందులో శాస్త్రవేత్తల పుట్టినరోజులు, అలాగే మానవిజ్ఞానానికి ప్రాధాన్యత ఉండే రోజులు, అంశాలు మాత్రమే ఉంటాయని, జన విజ్ఞాన వేదిక మన రాష్ట్రంలో శాస్త్రీయ విజ్ఞాన వ్యాప్తికి అలాగే మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కృషి చేసే సంస్థలలో అగ్రగామి అని, కాబట్టి పౌరులు జనవిజ్ఞాన వేదిక లో సభ్యులు కావడం ద్వారా శాస్త్రీయ సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓవైపు శాస్త్రీయ విజ్ఞానం రోజురోజుకు పెరుగుతున్నా ఇంకా మూఢనమ్మకాలు అంధ విశ్వాసాలు కల సమాజంలో మనం నివసిస్తున్నామని,కాబట్టి నేటి పౌరులలో శాస్త్రీయ భావజాలం వ్యాప్తి చాలా ఆవశ్యకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ విక్రాంత్, జెవివి నాయకులు సురేష్,ఖలందర్,మనోహర్ , సాయి ప్రియ మెడికల్స్ శేషు, హిమజ పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ





రామగిరి మేజర్ న్యూస్: ప్రజలకు చేరువుగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సూర్య దినపత్రిక క్యాలెండర్ ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదివారం స్వగ్రామం వెంకటాపురంలో మండల టిడిపి నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయడంలో సూర్య దినపత్రిక అద్భుతంగా పనిచేస్తుంది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు టిడిపి కన్వీనర్ సుధాకర్, మండల టిడిపి యువ నాయకులు శ్రీధర్ నాయుడు ,కుంటిముద్ది మారుతి ప్రసాద్, ఎస్ ఆంజనేయులు,కనగానపల్లి మండల కన్వీనర్ పోతులయ్య, చెన్నే కొత్తపల్లి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి,నెట్టెం వెంకటేష్‌రామగిరి మండల సింగల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప,బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్,టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు ,పోలేపల్లి ప్రభాకర్ నాయుడు, విశ్వనాథ్, రామగిరి మండలం రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, చెన్నై కొత్తపల్లి రిపోర్టర్ విజయ్ కుమార్ రెడ్డి మండల టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరిగమ్మ గుడిని

# మరోచోట నిర్మించేంతవరకు సమయమివ్వరా ?

**- గుడి తొలగింపు పై రెవెన్యూ అధికారులకు ఉన్న అత్యుత్సాహం... అక్రమ కట్టడాలపై ఏది?**

**- జిల్లా బిజెపి నాయకుల ధ్వజం**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణ దుర్గం రోడ్డులోని హిందువుల ఆరాధ్య దైవంగా విరాజి ల్లుతున్న.. మైసూరు నరగమ్మ గుడిని.. రోడ్డు విస్తరణ పేరుతో.. రెవెన్యూ, పోలీసు అధికారులు .. అర్ధరాత్రి వచ్చి పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు మధ్య.. గుడిని తొలగింపు పై ఉన్న శ్రద్ధ.... నగరంలో అనేక ప్రాంతాలలో.. అక్రమ కట్టడాలపై ఎందుకు లేదని బిజెపి జిల్లా నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోనీ ఆర్ అండ్ బి అతిథి గృహంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు , బిజెపి రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి , విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రత్నమయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ , సందిరెడ్డి శ్రీనివాసులు , చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ నగరంలో ఎంతో ప్రాచీణ్యం కలిగిన నరిగమ్మ దేవాలయాన్ని అర్ధరాత్రి పోలీసుల బందోబస్తు తొలగించాలనుకోవడం సరైనది కాదన్నారు. అభివృద్ధికి బిజెపి ఎప్పుడు అడ్డు కాదని అయితే ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడున్న నరిగమ్మ దేవాలయానికి సరైన స్థలం కేటాయించి గర్భగుడి నిర్మించుకొని అప్పుడు ఇక్కడున్న అమ్మవారి విగ్రహాన్ని తీసుకెళ్తామని రెవెన్యూ అధికారులకు...మేము అనేకమార్లు తెలియజేసిన.. ఏకపక్షంగా హిందూ ఆలయాలను కక్షపూరితంగా తొలగిస్తారని విమర్శిం చారు. నగరంలో, జిల్లాలో అనేకమైన అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిని కదిలించే ధైర్యం లేదు కానీ కేవలం హిందూ దేవాలయాలు మీద మాత్రం ఎటువంటి సడలింపు లేకుండా తొలగిస్తున్నారని ఇది చాలా బాధాకరమన్నారు. రెవెన్యూ అధికారుల వైఖరి సరైంది కాదని, అధికారులు ఎటువంటి సమస్యలేని భూమి కేటాయించి ఆలయ నిర్మాణానికి సహకరించే వరకు మా పోరాటం ఆగదని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే హిందువులంతా ఏకమై పోరాటం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, మారుతి గోవింద ప్రసాద్, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, సోమయ్య, లక్ష్మణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## .నేటి నుంచి మండల వ్యాప్తంగా గ్రామ సభలు

**ఎంపీడీవో సాయి మనోహర్.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ఉ వికసిత భారత్ గ్రామ గ్రామ్ యాక్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ధర్మవరం గ్రామీణ మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు జనవరి 5వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక గ్రామ సభల ద్వారా,గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతా పనుల గుర్తింపు ఉంటుందని,ప్రభుత్వ పథకాల అమలు స్థితి సమీక్ష,గ్రామ స్థాయిలో మౌలిక వసతుల అవసరాల అంచనా,ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాల సేకరణ ఉంటుందన్నారు. అంతేకాకుండాగ్రామ సభల ద్వారా పారదర్శకత , ప్రజాస్వామ్య పాలనకు బలం చేకూర్చడం జరుగుతుందన్నారు.125 రోజుల ప్రత్యేక కార్యక్రమంగా అమలవుతున్న ఈ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామాభివృద్ధికి తమ సహకారం అందించాలని వారి కోరారు.ప్రతి గ్రామంలో నిర్ణీత తేదీలలో గ్రామ సభలు నిర్వహించబడతాయి అని, సంబంధిత గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలే కేంద్రబిందువుగా సాగుతున్న వికసిత్ భారత్ ఉ గ్రామ గ్రామ్ యాక్ట్ 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు.

## సమయాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే

# మంచి ఫలితాలు సాధించగలం

**- పదవ తరగతి విద్యార్థులకు ఉచిత మాక్ టెస్ట్**

**- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి**




ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు సమయం చాలా తక్కువగా ఉన్నం దున ఉన్న సమయంలోనే విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి మంచి మార్కులను సాధించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు ఏఐఎస్ఓ మరియు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థులకు ఉచిత మాక్ టెస్టుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.... చదువుతో పాటు ఆరోగ్యం కూడా చూసుకోవాలని, మార్కుల వేటలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మానుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుతూ ఏవైనా సందేహాలు ఉంటే అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోవాలని అటువంటప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలరని తెలిపారు.డైరెక్టర్ బాలం లక్ష్మనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని, విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా చేయటం తమ అంతిమ లక్ష్యం అని, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థులలో చైతన్యం కలిగించిన ప్రిన్సిపాల్, ఏఐఎస్ఓ మరియు ఏపీఎస్ఎఫ్ కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి శివ, కళాశాల ఇంచార్జి రమేష్ పాల్గొన్నారు.

# బెంగళూరు బస్సు సర్వీసును నడపండి..

**-కర్ణాటక మాజీ మంత్రికి వినతి**



కుందుర్పి(మేజర్ న్యూస్) మండలకేంద్రం నుండి కర్ణాటక రాష్ట్ర రాజధానిబెంగళూరుకు కర్ణాటక ఆర్టీసీ బస్ సర్వీస్ ను నడపాలని కర్ణాటకమాజీ మంత్రి (పావగడ శాసనసభ్యులు తండ్రి) వెంకటరమణప్పకు మండల ప్రజలు విన్నవించారు. ఆదివారం మధ్యాహ్నం హనుమంతనపల్లిలో ఎమ్మెల్యే స్వగృహంలో కుందుర్పి మండలప్రజలు కర్తనపర్తి రామాంజనేయులు, సత్యనారాయణగుప్త,, రాంబాబు,,జర్నలిస్టు రాజు, గోవింద రాజులు,నరేష్ లు కలిసి విన్నవించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# భారతదేశంకు ఆత్మ వంటిది హిందూ ధర్మం





**గడపలోనే కులం గడప దాటితే హిందువులం**
**అన్న నినాదాలతో హోరెత్తిన ఆలయ ప్రాంగణం**
**భరతమాత, శివాజీ విగ్రహాలు త్వరలో ఏర్పాటు**
**హిందువులు ఐక్యతగా ఉంటూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి**
**హిందూ పరిరక్షకుల పిలుపు... హిందూ సమ్మేళన సభకు పొట్టెత్తిన జనం**
**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**




గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని మాధవ రాయ దేవాలయ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకీ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జియం సురేష్ అధ్యక్షులు గా వ్యవహారించిగా ముఖ్య అతిథులుగా కొనకాన్వాశ్రమ పిఠాధిపతి శ్రీ ధాత్తానందగిరి స్వామి విచ్చేయగా ప్రధానవక్తగా ఆర్ ఎస్ ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ వివేకానంద్ విశిష్ట అతిథిగా జిల్లా బీజేపీ అధ్యక్షులు జియం శేఖర్ విచ్చేశారు. అలాగే పుర ప్రముఖులు రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ ఆలయ అర్చకులు దేవిస్వామి సోమశేఖర్, మాజీ యంపిపి విద్యాధరణి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్, శంకర్, మేఘనాత శర్మ హాజరయ్యారు. తొలుత హిందూ సమ్మేళనం నిర్వాహకులతో పాటు మండల వ్యాప్తంగా తరలి వచ్చిన హిందూవులు పట్టణ వాసవి ఆలయం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి భారతమాత జై హిందూ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలతో పోరెత్తించారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హిందూ ధర్మం పరిరక్షకులు మాట్లాడుతూ ఆర్ యస్ యస్ స్థాపించిన వంద సంవత్సరలు పూర్తి చేసుకొన్న సందర్భంగా దేశ వ్యాప్తంగా లక్ష హిందూ సమ్మేళనలు నిర్వహించడం జరుగుతావుందని ప్రతి హిందువు భవిష్యత్ తరాల కోసం బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. నేడు హిందువుల ఐక్యతతోనే 500 సంవత్సరలు తర్వాత రాముని సొంత ఊరిలో ఆయనకు ఆలయం కట్టమని ఆర్టికల్ 360 రద్దు చేయడం సాధ్యం అయిందన్నారు. మన భారతదేశం గొప్పతనం హిందూ ధర్మం చాల గొప్పదని మన సంస్కృతి సంప్రదాయాలు మన హిందూ నాగరికథ ప్రపంచ దేశాలకు ఆదర్శనంగా నిలిచాయాన్ని త్వరలోననే భారత దేశం విశ్వ గురువుగా అవతరించ ఉందని అలాంటి మన హిందూ జాతిని విచ్చినం చేయడానికి కుట్రలు చేస్తున్న ఇతర మతాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. శ్రీరాముడు నడియడిన పుణ్యభూమి మనది అంటూ శ్రీరాముడు సాగించిన పరిపాలన శ్రీరాముని ధర్మం న్యాయం అన్నదమ్ములు అంటే ఎలా ఉండాలి భార్యను ఎలా గౌరవవించాలి మహిళలు దేవత మూర్తులను ఎలా పూజించాలి మన సంస్కృతి సంప్రదాయాలు గురించి వివరించారు. గత వందేళ్ళ క్రితమే దేశంలో హిందూ జాతి పరీక్షణకు ఆర్ ఎస్ ఎస్ సంస్థ ఏర్పాటు చేసి హిందూజాగృతి కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి హిందువుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ ఎస్ మాత్రమే అంటూ వారు కొనియాడారు. హిందువుల్లో అనేక కులాలు ఉన్న అవన్నీ ఇంటి గడప వరకే గడప దాటితే మనం హిందువులం బంధువులం హిందువులు అందరూ ఐక్యతగా ఉందాం అంటూ వారు పిలుపునిచ్చారు. హిందువులు అతి పవిత్రంగా పూజించే గోమాతను రక్షంచుకోవాలని మహిళను హిందూ దేవతలను పూజించాలన్నారు. చిన్న పిల్లలకు మన సంస్కృతి సంప్రసాయాలు గురించి నేర్పించాలని అంటి అంకుల్ సంస్కృతిని విడనాడాలన్నారు. తరచుగా ఇలాంటి హిందూ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించాలని వక్తకు పిలుపునిచ్చారు. గోరంట్ల భారత మత విగ్రహం చక్రపతి శివాజి విగ్రహాలు ఏర్పాటు చేయాలని సభలో నిర్ణయించారు. గోరంట్ల హిందూ సమ్మేళనకు ఇంత పెద్దఎత్తున జనం తరలి రావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని హిందూ సమ్మేళను కార్యక్రమాలు నిర్వహిస్తామని హిందూ జాతి జాగృతి కోసం ప్రతి హిందువు ఐక్యమంత్వాంగా ముందుకు రావాలని అప్పుడే మన జాతి మనుగడ పుష్కలంగా ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ పిఠాధిపతులు ఆర్ ఎస్ ఎస్ నాయకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన భారత నాట్యం కూచిపూడి సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం



**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు**
**పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**కనగానపల్లి మేజర్ న్యూస్** :బాధితులకు అండగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు . ఆదివారం మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన బుల్లె వెంకటేష్ కుటుంబానికి రూ. 50,700 చెక్కును ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు , మండల కన్వీనర్ యాతం పోతులయ్య ,ఎంపీటీసీ భాస్కర్ ,వెంకటేష్ ,దామోదర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రహస్య ఒప్పందంతోనే.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆపేశారు

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలే నిదర్శనం
- రాష్ట్రానికి, రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు
- - వైసిపి మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ ఇన్చార్జ్ వై. విశ్వేశ్వర రెడ్డి విమర్శ



– అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రహస్య ఒప్పందంతోనే.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపేశారని, తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శమని వైసీపీ మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసీపీ ఇన్చార్జి వై. విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. ఆదివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా .. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొచ్చారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక .. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ తో వైయస్ జగన్మోహన్ రెడ్డికి పేరు వస్తుందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. తన శిష్యుడైన తెలంగాణ సీఎంతో రహస్య ఒప్పందాలు చేసుకొని.. లాలూచి పడి రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రానికి, రాయలసీమకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు. రాయలసీమ ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టిన.. చంద్రబాబుకు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కు అన్ని అనుమతులు తీసుకొచ్చి... ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే.. రాయలసీమలోని ప్రాజెక్టులకు తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, రాయలసీమకు, రాష్ట్రానికి ఇది అన్యాయం చేస్తుంటే రాయలసీమ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏం చేస్తున్నారని, తక్షణమే రాజీనామా చేయాలని విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసీపీ బీసీ సెల్ నాయకులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కోడి రామన్న మృతి

**నివాళులర్పించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి**

**కంబదూరు, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో ఓల్డ్ ఎస్సీ కాలనీవాసులు అయినటువంటి ఎనిమిదవ వార్డ్ డీలర్ రవి తండ్రి కోడి రామన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చే తన వంతు మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షఫీ, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మెహబూబా, రాళ్లపల్లి రామకృష్ణ, నారాయణస్వామి, హరికృష్ణ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కె ఎస్ షానవాజ్ నియామకం



కదిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా రాష్ట్రంలోని 25 జిల్లాల డిసిసి అధ్యక్షులను ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కేఎస్ షానవాజ్ ని ఎంపిక చేశారు. డీసీసీ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏపీ సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి , సి డబ్ల్యు సి సభ్యులు శ్రీ రఘువీర రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా అని చేస్తానని జిల్లా అధ్యక్షుడు షానవాజ్ పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుతో టీచర్ క్రిష్ణవేణికి సత్కారం




కదిరి, మేజర్ న్యూస్: సావిత్రి పూలే జయంతి సందర్భముగా కదిరి రూరల్ మండలం కాళసముద్రం పాఠశాలలో పనిచేస్తున్న దుర్గం కృష్ణవేణికి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సునీల్ ల చేతుల మీదుగా ప్రశంసాపత్రము, మెమోంటో అందుకున్నారు. బోధనలో వినూత్నమైన తరహాలో బొమ్మల ద్వారా పాఠాలు నేర్పించడం, చదివించడం లో క్రిష్ణవేణి అత్యంత ప్రతిభ చూపారు. కాళసముద్రం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుభానల్లా తెలిపారు. తమ పాఠశాలలో టీచర్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యా యులు మునేనాయక్, బికారిబేగ్, శేఖర్ రెడ్డి, చలపతి, రాంబాబు, అరుణరేఖ, సాయి, అనిత, సత్యవతి కలిసి ఉపాధ్యాయురాలు కృష్ణవేణిని ఘనంగా సన్మానించడం జరిగింది.

## వినూత్న ఆవిష్కరణ.. షెడ్ లేకుండా సౌర పందిరి నిర్మాణం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎల్ఎస్ గ్రీన్సిన్స్ అపస్వర సోలార్ ఆధ్వర్యంలో వినూత్నమైన సౌర ఆవిష్కరణను ప్రారంభించారు.సంప్రదాయంగా ఉపయోగించే షెడ్ రూఫింగ్ అవ సరం లేకుండా, నేరు గా సౌర ప్యానెల్స్‌తోనే సోలార్ పందిరి నిర్మాణాన్ని విజయ వంతంగా చేపట్టారు.ఈ ప్రత్యేకమైన డిజైన్ ద్వారా భూమి వినియోగం మరింత సమర్థవంతంగా ఉండటంతో పాటు, ఖర్చు తగ్గడం, గాలి ప్రసరణ మెరుగ్గా ఉండటం, దీర్ఘకాలిక మన్నిక వంటి అనేక ప్రయోజనాలు కలుగు తాయి. రైతులు, గృహ యజమానులు, వ్యాపార సంస్థలు ఈ సౌర ఫ్యాన్ డిరి పార్కిం గ్, ఓపెన్ షెడ్లు, ఫామ్ హౌస్‌లు, కమర్షియల్ ప్రదేశాల్లో వినియోగం చుకోవచ్చున్నారు.ఈ సౌర ప్యాన్లరి ద్వారా విద్యుత్ ఉత్పత్తి తో పాటు నీడ కూడా లభించడం వల్ల ఇది ద్వంద్వ ప్రయోజనాలు అందిస్తుంది. ముఖ్యంగా పీఎం సూర్య ఘర్ యోజన వంటి ప్రభుత్వ సబ్సిడీ పథకాలకు అనుగుణంగా ఈ సౌర వ్యవస్థలు ఏర్పాటు చేయబడుతున్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.కదిరి ప్రాంతంలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, పర్యావరణ పరిరక్షణ దిశగా ఈ ఆవిష్కరణ ఒక కీలక అడుగు గా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.




# కుట్టులో నైపుణ్యం ద్వారా ఉపాధి అవకాశాలు

### - కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: కుట్టులో నైపుణ్యం సాధించడం ద్వారా రాయదుర్గం పట్టణంలోని గార్మెంట్ పరిశ్రమలో ఉపాధి పొంది , తద్వారా మీ జీవితానికి ఓ భరోసా దొరుకుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మహిళలకు సూచించారు. పట్టణంలోని కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ) లో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో వెలుగు సంస్థ ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2014లో తొలిసారిగా ఎమ్మెల్యే గా గెలుపొందినప్పుడు టాటా ట్రస్ట్ సహకారంతో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించానన్నారు. కొంతకాలం నడిచిన తరువాత కొన్ని కారణాల వల్ల మూతపడిందన్నారు. 2024లో చంద్ర బాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి ఇప్పుడు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణంలోని గార్మెంట్ పరిశ్రమలో లేబర్ కొరత తీవ్రంగా ఉందన్నారు. ఇక్కడ కుట్టులో నైపుణ్యం సాధించి మంచి టైలర్ గా మారితే, గార్మెంట్ పరిశ్రమకు మీ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా రాయదుర్గం గార్మెంట్ రంగానికి మీరే ఓ శక్తిగా ఎదుగుతారన్నారు. కావున ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని కుట్టులో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి, జీవనోపాధుల జిల్లా అధికారి గంగాధర, వెలుగు ఏపీఎం గోవిందప్ప, టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి చిన్న, రూరల్ కన్వీనర్ కురుబ హనుమంతు, టంకశాల హనుమంతు, పొరాళు పురుషోత్తం, ధనార్జున, గార్మెంట్స్ జాబ్ వర్క్ అసోసియేషన్ అధ్యక్షులు బూదూరు తిప్పేస్వామి, యల్లప్ప, కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించిన సిపిఐ నాయకులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్దవడుగూరు సీపీఐ కార్యాలయము నందు సీపీఐ మండల కమిటీ సమావేశము సీపీఐ సీనియర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి,నారాయణ,సీపీఐమండలకార్యదర్శివి.వెంకట రాముడు యాదవ్ అధ్వర్యములో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికునికీ కూటమి ప్రభుత్వము హామీప్రకారము 36వేలురూ॥అందించి చేనేత కుటుంబాలను ఆదుకొని 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించాలి మర మగ్గాలు ఎత్తివేయాలి, ఉపాధి బిల్లులు తక్షణమే కూలీలకు అందించాలి, ఉపాధి పని ముట్లు ఇవ్వాలి,ఉపాధిహామీ పేరు మార్చకూడదు, పెద్దవడుగూరు మండల కేంద్రంలో పబ్లిక్ లెట్రిన్లు కట్టించాలని సీపీఐ మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో సీపీఐ మండల సహకార్యదర్శి రంగస్వామి,ఏఐటియుసి మండల కార్యదర్శి ఉసేన్ పీరా,రంగనాయకులు, అల్లాబకాష్ ,సుధాకరగౌడు, ఓ.నారాయణ,ముత్యాలరెడ్డి,రామయ్య,నాగేంద్ర,మల్లికార్జునయ్య,తదితరులు పాల్గోన్నారు.

## రౌడీ షీటర్లకు వణుకు పుట్టిస్తున్న ఎస్సై ఆంజనేయులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు రౌడీషీటర్లకు వణుకు పుట్టించే విధంగా గ్రామాలలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ రౌడీ షీటర్ల ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వారిని హెచ్చరిస్తూ చట్ట సంరక్షణ చేస్తున్నారు. మండల పరిధిలోని సమస్యాత్మక ఫ్యాక్షన్ గ్రామమైన చిన్నవడుగూరు గ్రామంలో మండలంలోని అత్యధికంగా రౌడీషీటర్లు ఉన్న గ్రామం కావడంతో ఎస్సై ఆంజనేయులు నెలలోనే రెండుసార్లు నాకాబంది కార్యక్రమం నిర్వహించి రౌడీషీటర్లను హెచ్చరించడంతో రౌడీషీటర్లలో వణుకు పుడుతోందని గ్రామస్తుల అనుకుంటున్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది అనుమానితుల ఇళ్లను అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు అనంతరం గ్రామములో గ్రామసభ నిర్వహించి గ్రామస్తులకు శాంతిభద్రతల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలి కానీ గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేసి రిమాండ్ పంపుతామని హెచ్చరించారు. అలాగే గ్రామస్తులు గ్రామంలో జరిగే అసాంఘిక కార్యక్రమాలైన పేకాట మట్కా వంటి వాటిపై తమకు సమాచారం ఇవ్వాలని అలాగే గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే కూడా తమకు తెలియజేయాలని తెలిపారు.

## బోరు వేసి నీటి సమస్య తీర్చిన సర్పంచ్



అగళి మేజర్ న్యూస్: అగళి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. దీంతో అగళి ఎస్సీ కాలనీలో ఆర్టిటి బిల్డింగ్ వద్ద కొత్తగా తాగునీటి బోరు వేసి నీటి సమస్యను సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప పరిష్కరించారు. బోరులో నీరు పుష్కలంగా పడడంతో బోరులోకి మోటారును, కొత్త పైపులను, కేబుల్ వైరును వదిలి, స్టార్టర్ ను బిగించి నీటి సమస్యను తీర్చారు. అగళి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ఎస్సీ కాలనీ వాసులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## యాదవుల అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేద్దాం



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 04: మండల కేంద్రంలోని స్థానిక ఉదుగూరు రోడ్డు నందు కేవీఎమ్ తోట ప్రాంగణంలో యాదవుల ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షుడు జీఎస్ మంజునాథ్ యాదవ్ మరియు వారి కమిటీ సభ్యులతో మండలంలోని యాదవుల సమూహంతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ త్వరలో భారత అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక కు యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం ఏర్పాటు విషయంపై అలానే మండల కేంద్రంలో యాదవ భవన ఏర్పాటుకు స్థలము కోరుట గురించి స్థానిక శాసనసభ్యులు జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ను మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పే స్వామి వారితో కలిసే కార్యక్రమం అనంతరం మండలంలోని యాదవులందరూ రాజకీయాల్లో గాని విద్యాభ్యాసంలో ముందుండి రాణించాలని చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల ఉపాధ్యక్షులు సర్పంచి చిత్తయ్య, కార్యదర్శులు కే జగన్నాథ్, సిద్దేశ్వర కమిటీ సభ్యులు రంగస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు చిక్కన్న, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయులు కరిబడప్ప, టెక్నికల్ అసిస్టెంట్ శేషా సాయన, ఉదుగురు జగన్నాథ్, గుంజేటి కాంతరాజు, గొల్ల మారంపల్లి రంగస్వామి, గౌడ్ రంగప్ప, నటరాజు, మల్లేష్, సన్న రంగప్ప, శ్రీరామ్, పోలీస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ చెస్ అకాడమీ విద్యార్థుల ఘనవిజయం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలో జరిగిన చెస్ టోర్నమెంట్ లో వినోద్ చెస్ అకాడమీ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. కర్ణాటకలోని నందనూరులో ఆదివారం అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో అండర్ 12 విభాగంలో సాయి గౌతం మొదటి స్థానం, అండర్ 14 వరుణ్ మొదటి స్థానం, అండర్ 16 అభిరామ్ మొదటి స్థానం సాధించారు. అదేవిధంగా మొత్తం వినోద్ చెస్ అకాడమీ తరపున అండర్ 12 లో మూడు స్థానాలు, అండర్ 14 లో నాలుగు స్థానాలు, అండర్ 16లో ఐదు స్థానాలు కైవాసం అయ్యాయని చెస్ అకాడమీ కోచ్ వినోద్ తెలిపారు. ఈ అకాడమీ నందు కోచింగ్ తీసుకొని ఘనవిజయం సాధించడం చాలా గర్వంగా ఉందని, చెస్ లో ఎంతో ప్రతిభగల విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన త్రిపుర రిసార్ట్ అధినేత డాక్టర్ కె.గోపీనాథ్ ను, ఏం క్యూ ఏ గ్లోబల్ ట్రస్ట్ , జనసేవ ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏం క్యూ ఏ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ కలీముల్లా మాట్లాడుతూ ఆదర్శభావాలు ఉన్న గొప్ప వ్యక్తి గోపీనాథ్ అన్నారు. రాజకీయాల్లోకి రాక మునుపే, సేవా దృక్పథంతో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలకుభోజనం వసతులు కల్పించడం, హాస్టల్ విద్యా ర్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారురన్నారు. విద్యార్థుల పట్ల మాత్రమే కాకుండా, దేవాలయాల అభివృ ద్ధికి ఎంతగానో సహకరించారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో, సమాజం పట్ల సేవా దృక్పథంతో. ఫ్రంట్ లైన్ వారియర్స్గా పని చేసే ఉద్యోగులకు, కరోనా రక్షణగా మాస్కులు, శానిటై జర్లు పంపిణీ చేసి తన సేవాభావాన్నిచాటుకున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి నేడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, అనతి కాలంలోనే ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం యువతరానికి ఆదర్శం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.



**దుప్పట్లు పంపిణీ:** పట్టణంలోని నిరుపేదలకు, ఎంక్యు ఏ గ్లోబల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం 100 మం ది పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కార్యక్రమానికి హాజ రైన పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ కళీముల్లా, జనసేవ ట్రస్ట్ సభ్యులు నగర్లో నర్సింగప్ప, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాసులు, ఆదిల్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరికలు

### – పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జక్కేపల్లి, గుడ్డం పల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు పార్టీని వీడి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలో బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం పార్టీలోకి చేరిన నాయకులకు గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మ నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, నరసే గౌడ్, హరినాథ్, హనుమంతరాయప్ప, డీలర్ నరసేగౌడ్, హరినాథ్, నగేష్, రమేష్ మంజునాథ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** ఆదివారం నాడు తాయి శేఖర్ తోట నందు సూర్య సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినది. అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటేశులు, ఉపాధ్యక్షుడిగా ఉబేదుల్లా, సెక్రటరీ బి సా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ, సత్యనారాయణ, ట్రెజరర్ గా బిఎన్ నరసింహ, గౌరవాధ్యక్షులుగా తాయి రాజశేఖర్ ,మేకల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే నాడు ఆగస్టు 15 నాడు మరియు ప్రతి సంవత్సరము మజ్జిగ పంపిణీ కార్యక్రమము విజయవంతముగా జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, జ.మల్లికార్జున, డాక్టర్ షబ్బీర్ పామిడి తిప్పే స్వామి, రాయల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మురళి, గోల్డ్ ఇస్మాయిల్, పాల శ్రీనివాసులు చిదానంద, అనిల్, మల్ల రెడ్డి ,ని సార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## ప్రైవేట్ టీచర్ పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ టీచర్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలల అసోసియేషన్ సభ్యులు కోరారు. గుంతకల్ పట్టణంలోని డిఎస్పి కి అసోసియేషన్ తరపున ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోనే ఒక ప్రైవేట్ పాఠశాలలో శనివారం క్రమశిక్షణ పాటించని విద్యార్థిని కొట్టిందని ఒక టీచర్ పై ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులు దాడి చేసినట్లు తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పే టీచర్ మీద దాడి చేయడం దుర్మార్గమని అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు ఉపాధ్యాయులపై జరుగుతున్న హింసకు నిరసనగా నేడు పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్, ప్రభాకర్, రామకృష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, విశ్వనాథ్, నాగార్జున, శ్రీనివాసులు, కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మడకశిరలో భూ సమస్యలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం

### తహసిల్దార్ లక్ష్మ నరసింహ



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 04:** ప్రజలకు సులభంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘రెవెన్యూ క్లినిక్’ కార్యక్రమాన్ని సోమవారం నేడు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు మండల తాసిల్దార్ సమక్షంలో మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండలంలోని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ లక్ష్మనరసింహం కోరారు. ఆయన మాట్లాడుతూ ఈ రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా ఉ అడంగల్ సవరణలు, మ్యుటేషన్ , 1 బి మంజూరు, పట్టాదారు పాసు పుస్తకాలు, అసైన్మెంట్ సమస్యలు , చుక్కల భూమి, ఎస్ ఇ సి 22ఎ తెలగింపు, ఇంటి స్థల మంజూరు, రాస్తా సమస్యలు, భూ సేకరణ చేసిన భూములకు నష్టపరిహారం, స్మసాన సమస్యలు, సర్వే కొలతలు, జాయింట్ ఎన్ పి ఎం వంటి భూమి సంబంధిత సమస్యలకు నాలుగు డివిజినల్ వారిగా కౌంటర్లను ఏర్పాటు చేసి సాధ్యమైనంతవరకు అదే రోజు పరిష్కారం చూపించడం జరుగుతుందని, రెవిన్యూ క్లినిక్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా సమస్యలను పరిష్కరింపబడతాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వం చిన్న /సన్న కారు రైతుల ప్రయోజనాల కోసం చేసిన సాదాబైనమా (రిజిస్ట్రేషన్ కాని) భూమిలపై హక్కుల కోసం చేసిన ఉత్తర్వులకు ప్రచారము కలిపించవలసిందిగా ఆదేశాల ప్రకారం తెలియజేస్తున్నామన్నారు. పోతి కేసులందు భాగ పరిష్కారం డాకుమెంట్ల పై స్టాంప్ డ్యూటీని వంద రూపాయలు ప్రభుత్వం నిర్దేశించినది. ఈ అవకాశం అందరు ఉపయోగించుకొవాలని తాసిల్దార్ లక్ష్మనరసింహం తెలిపారు.

## సిఐ శ్రీకాంత్ యాదవ్‌పై మైసూరా రెడ్డి దుర్భాషలాడటం సిగ్గుచేటు

### – బీసీ నాయకులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** అనంతపురం జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉన్న శ్రీకాంత్ యాదవ్ పై ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి అనుచరుడు మైసూరా రెడ్డి దుర్భాషలాడడం చాలా బాధాకరమని బీసీ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు పేర్కొన్నారు. కదిరి డివిజన్ యాదవ సంఘం, బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ సీఐ శ్రీకాంత్ యాదవ్ పై జరిగిన దాడి దుర్భా షలాడడం సిగ్గుచేటని వారు ఖండించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రోటోకాల్ మేర టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ తమ విధులు నిర్వహిస్తుంటే విధులకు ఆటంకం కలిగిస్తూ మైసూర్ రెడ్డి అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తు న్నామని ఆయనపై పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ యాదవ్, ఆంజనే యులు యాదవ్, సుధాకర్ యాదవ్, రామచంద్ర యాదవ్, కటారి రెడ్డి యాదవ్, రామ్మోహన్ యాదవ్, లక్ష్మపతి యాదవ్, నరేంద్ర, యాదవ్, శ్యాం ప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండల కేంద్రంలోని తారక రామ నగర్‌కు చెందిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తనకంటి శివశంకర్ ఆదివారం పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టిఏ డైరీఉ2026, క్యాలెం డర్‌ను ఆవిష్క రించారు.అనంతరం ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లి, 100 డేస్‌లో భాగంగా మార్క్స్ ఎంట్రీ ఆలస్యానికి ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని, వెంట నే పిఆర్సి ప్రకటించాల ని, అంతవరకు 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ విధానంలో తమిళ నాడు ప్రభుత్వం చేసిన మార్పులను ఏపీ లో కూడా అమలు చేయాలని, సింగిల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పి.శివశంకర్, పుష్పగిరి ప్రకాష్, రామచంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామసభలకు హాజరుకండి :ఏపీఓ మరియమ్మ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నేడు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)ఉ2025పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సభలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా పనిదినాలు 125కు పెంచడం, 15 రోజుల్లో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి హక్కు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉపాధి శ్రామికులు, మహిళా సంఘాలు, డ్వాక్రా సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామసభలను విజయవంతం చేయా లని ఆయన కోరారు.

## గ్యాస్ సిలిండర్ లీకేజీ.. వ్యాపించిన మంటలు.. రూ.2.35 లక్షల నష్టం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని మల మీదపల్లి గ్రామానికి చెందిన మహబూబ్ ఇంట్లో ఆదివారం ఉన్నపలంగా గ్యాస్ లీక్ కావడం జరిగింది. దీంతో మంటలు వ్యాపించి ఇంటిలోని నిత్యావసర వస్తువులు వంట సామాగ్రి, ఎలక్ట్రికల్ సామాగ్రి, దుస్తులు ఇతరత్రా పరికరాన్ని మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదం కారణంగా రూ.2.35 లక్షల ఆస్తి నష్టం జరిగిందని కుమారుడు జిలాని భాష కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ బాబురావు, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, ఎంపీపీ భారతీ ప్రతాప్ రెడ్డి లు గ్రామానికి చేరుకొని, కాలిపోయిన వస్తువులను పరిశీలించారు. అనంతరం కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం అందాల కృషి చేస్తానని తాసిల్దార్ పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్రికెట్ టోర్నమెంట్

నల్లమాడ, మేజర్ న్యూస్ : క్రికెట్ రంగంలో ఉత్సాహంగా పరిగెత్తాల నుకునే క్రీడాకారులకు నల్లమాడ మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ను ఈనెల 10 నుంచి ప్రారంభించినట్లు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశాయి కోట్ల మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేవారు తమ పేర్లు నమోదు చేసుకొని, రూ. 700 ఎంట్రీ రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. అందు కోసం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన మొదట విజేతలకు 2011 6లు, రెండవ బహుమతి 10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులు ఈనెల పదవ తేదీ చివరి రోజున తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతిజట్టుకు బహుమతులు అందజేస్తామని ఆయన వివరించారు.

## అనంతపురం జిల్లా ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడిగా కేశీచే లక్ష్మనారాయణ ఎన్నిక..



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాయదుర్గం కు చెందిన కెంచే లక్ష్మనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అనంతపూర్ లో ఎన్జీవో హోమ్ లో జరిగిన కొత్త కార్యవర్గం లో ఎన్నికయ్యారు. గతంలో పర్యాయములు రాయదుర్గం అధ్యక్షుడుగా పనిచేశారు. రెండు పర్యాయములు జిల్లా ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేశారు. అనంతపురం లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారిగా పనిచేస్తూ సంఘ నాయకుడుగా ఎంపిక కావడం పట్ల ఉద్యోగులు, రాయదుర్గం ఎన్జీవో జీవో నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బెగార్లపల్లి నాగరాజుకు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించిన వాల్మీకి ఉద్యోగుల సంఘం



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణం బేగార్లపల్లి గ్రామ వాస్తవ్యులైన నాగరాజు గత 30 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల యందు తెలుగు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందడం జరిగినది ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగుల సంఘం తరపున నాగరాజును ఘనంగా సత్కరించడం జరిగింది.మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా వేల మంది విద్యార్థులకు విద్యను బోధించి ఉన్నత స్థాయికి చేర్చి వారి ఉన్నతికి తోడ్పడిన నాగరాజు శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందదాయకంగా సాగాలని సమాజ సేవకు మరింత పాటు పడాల్సిందిగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

## దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటు ను విజయవంతం చేయండి

అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని హేమావతి రోడ్డు లోని కాచికుంట, ఉదుగూరు గ్రామాల మధ్యలో ఉన్న శ్రీ కరియమ్మ దేవాలయం వద్దఆదివారం మాలల ఆత్మీయ సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు కోట్ల గంగాధర్, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, తాలూకా కార్యదర్శి సోమకుమార్, తాలూకా దామోదర్ సంజీవయ్య కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున ఉన్నమడకశిరలో మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు మాల సోదరులు కృషి చేయడం అభినందనీయమన్నారు. దీనికి సహకరించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉరుములు కొట్టే వృత్తిలో ఉన్నమాల సోదరుల సమస్యను పరిష్కరించడానికి త్వరలో అనంతపురంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు మాట్లాడుతూ మాలల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మడకశిరలో మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు దీనికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి నియోజకవర్గ మాల సోదరులు ప్రతి



గ్రామాల నుండి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా మాల సోదరులు, పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని అప్పుడే తమకు సమాజంలో గౌరవం లభిస్తుందని జిల్లాస్థాయి మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశం నందు దామోదర్ సంజీవయ్య విగ్రహ ఏర్పాటుపై చర్చించడంతోపాటు మాల మహా నాడు నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మరియు వనభోజన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాల సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి తాలూకా ఉపాధ్యక్షుడు జయరామప్ప, మండలపల్లి బసవరాజు,,మెపా అధ్యక్షుడు వెంకటేష్, మెపా ఉపాధ్యక్షుడు మల్లికార్జునయ్య, మండల ఉపాధ్యక్షులు ఉదుగూరు రాజప్ప, సీనియర్ నాయకులు పగలి వెంకటస్వామి, పోస్టాస్టర్ మధు,అశోక్, అగ్రహారం మోహన్, నాగరాజు, గుడిబండ మూర్తి, ఉపాధ్యాయుడు ఆర్ తిప్పేస్వామి, గౌడనకుంట పివిస్ శ్రీనివాస్, లతోపాటు జిల్లా స్థాయి మరియు మండలంలోని మాల సోదరులు పాల్గొన్నారు.

## మాకు విభేదాలు లేవు.. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు

### టీవీ9పై ఆగ్రహం వ్యక్తంచేసిన వైసీపీ నాయకులు.

### ఆధారాలు లేకుండా ప్రచారం చేస్తే ఇబ్బందులు పడేది మీరే.



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసిపి సమన్వయకర్తను మారుస్తారు కార్యకర్తలు ఆయన పట్ల ఇష్టంగా ఉన్నారంటూ టీవీ9 లో వచ్చిన వార్తలపై కళ్యాణదుర్గం వైసిపి నాయకులు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య నాయకత్వంలో ఎలాంటి విభేదాలు లేకుండా కార్యకర్తల అందరం పనిచేస్తున్నామని పార్టీ అధినాయకత్వం మేరకు ఎలాంటి కార్యక్రమానికి పిలుపునిచ్చిన వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నాం. స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సమస్యలపై తలారి రంగయ్య గారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టీవీ9 అంటే వార్తల అందించడంలో చాలా గౌరవం ఉంది ఈ మధ్యకాలంలో టీవీ9 తప్పుడు సమాచారం వల్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అందులో భాగంగానే తలారి రంగయ్య పై నియోజకవర్గంలో నాయకులు ఇబ్బంది పడుతున్నారు ఆయన్ని మార్చాలంటూ వచ్చిన తప్పుడు వార్తలు బాధాకరమని తలారి రంగయ్య కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారా అనంతపురంలో ఎమ్మెల్యేగా పోటీ చేశా అన్న క్లారిటీ లేకుండా వార్తల ప్రచారం చేస్తుంటే మీరు ఇస్తున్నటువంటి సమాచారం తప్పదని అర్థమవుతుందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తమకు



ఎలాంటి విభేదాలు అందరం కలిసికట్టుగా కార్యక్రమాలు చేస్తున్నాం ఉమామహేశ్వర్ నాయుడు తలారి రంగయ్య గారి నాయకత్వంలో కార్యకర్తలను కలిసికట్టుగా పనిచేస్తున్నాం అన్నారు. కళ్యాణ్ దుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో తలారి రంగయ్య గారిని కష్టాలు పద్దారో మాకు తెలుసని ఆయన ఎదుగుదల ఓర్వలేని కొందరు నిందలు వేయడం మానుకోవాలి అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ కళ్యాణ్ దుర్గం వైపు చూస్తున్నారు ఎందుకంటే మద్యం స్కేమ్ స్టాంప్ స్కాం ఇలాంటి స్కాంలన్ని ఇక్కడే జరుగుతున్నాయి వాటన్నింటి పైన పోరాటం చేస్తున్న మా నాయకుడు తలారి రంగయ్య ఎదుగుదలను ఓర్వలేని కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలి అన్నారు మా అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తలారి రంగయ్య నాయకత్వం లో అనేక కార్యక్రమాలు చేస్తున్నాం పార్టీ అభివృద్ధి కోసం పార్టీ ప్రజా సంఘాల అభివృద్ధి కోసం అందరం పనిచేస్తున్నాం దుష్ప్రచారాలు మానుకోవాలని కొంతమంది గిట్టని వ్యక్తులు దుష్ప్రచారాలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కలిగి నాగరాజు తాలూకా మహిళా నాయకురాలు నాగలక్ష్మి ఎంపీటీసీ భీమేష్ కళ్యాణ్ దుర్గం టౌన్ కన్వీనర్ సుధీర్ దొడగట్ట నారాయణ మండలాల కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు హనుమంతరాయుడు పగడకొండ చంద్రశేఖర్ గోళ్ల సూరి తదితరులు పాల్గొన్నారు.





## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల కేంద్రం పరిధిలోని భీమనపల్లి గ్రామానికి చెందిన చిన్న ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి తన భార్య మాధవి పై ఆదివారం తెల్లవారుజామున కత్తితో దాడికి పాల్పడ్డాడు కుటుంబ సభ్యులు మాధవిని చికిత్స కు అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలుస్తోంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## దేవినేని సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల కన్వీనర్, టీడీపీ నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో సోమవారం నుంచి జరగనున్న శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవి దేవర మహోత్సవ ఏర్పాట్లలో ఉన్న టీడీపీ నాయకులు దేవినేని నవీన్, దేవినేని ధర్మతేజ, దేవినేని అవినాష్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, మండల పార్టీ కన్వీనర్ గోళ్ళ వెంకటేషులు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు ధను నాయక్, బలరామ్, క్లస్టర్ ఇంచార్జులు భోగేష్, ఉమేష్, టీడీపీ నాయకులు ప్రకాష్, లోకేష్, రాజేష్, కామక్కపల్లి చంద్ర, గోళ్ళ చంద్ర, నిరంజన్, ఎర్రిస్వామి, నవీన్, వంశీ తదితరులు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే తెదేపా లక్ష్యం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక అభివృద్ధి తెదేపా లక్ష్యమని సహకార సంఘం ఛైర్మన్ గోపాల్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని మరూరు గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో ఐసిఎఫ్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 60 మంది మహిళలకు 50% సబ్సిడీతో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహకార సంఘ ఛైర్మన్ గోపాల్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 3000 మందికి రాయితీతో కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు అదేవిధంగా ఐ సి ఎఫ్ సంస్థ వ్యవస్థాపకుడు విజయ్ కిషోర్ మాట్లాడుతూ 13,500 విలువచేసే కుట్టు మిషన్ ను తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఆర్థికంగా సహకారం చేయాలని ఉద్దేశంతో 50 శాతం సబ్సిడీతో 6500 రూపాయలతో అందిస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందించడం ఎంతో సంతోషదగ్గ విషయమని ఆయన సూచించారు అనంతరం లబ్ధిదారులకు కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేష్, ఉమాపతి , సూరి , వీర నారప్ప, కేశవ ,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగసంఘ కార్యవర్గం ఎంపిక



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వాల్మీకి ఉద్యోగుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి మడకశిర నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగుల సంఘం యొక్క కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులుగా పుట్ట కామప్ప , నియోజకవర్గ సంఘం అధ్యక్షులుగా ఉపాధ్యాయులు జోగప్ప, రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయులు శ్రీ దేవరాజు , కోశాధికారిగా శ్రీ కె.సి.చంద్రశేఖర్ ఉపాధ్యక్షులుగా అంబరీష్, ఆర్.దేవరాజు, కట్టప్ప, నరేష్ బంగారు లింగ లను, కార్యదర్శులుగా హనుమంతరాయప్ప, మంజునాథ్, లిఖిత్, శ్రీనివాసులు, మంజునాథ్ లను గౌరవ సలహాదారులుగా ప్రభాకర్, రవికుమార్, వేణుగోపాల్, గోవిందప్పలను ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మారుతి, జగదీష్, శ్రీనివాసులు, జయసూర్య, పృథ్వీరాజ్, మల్లికార్జులను మరియు ఆడిట్ సభ్యులుగా ఆంజనేయులు, మల్లికార్జునలను వాల్మీకి సంఘం ఎంపిక చేయడం జరిగింది. అనంతరం అమరాపురం మండల కమిటీ అధ్యక్షులుగా కాంతరాజు, ప్రధాన కార్యదర్శిగా బోయ శివప్ప లను, గుడిబండ మండల కమిటీ అధ్యక్షులుగా కోదండపాణి ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీనివాసులు, రొల్ల మండల కమిటీ అధ్యక్షులుగా గిరియప్ప, ప్రధాన కార్యదర్శిగా రంగరాజు , ఆగళి మండల అధ్యక్షులుగా హరికృష్ణ ను, ప్రధాన కార్యదర్శిగా వీరకాటప్ప ను అదేవిధంగా మడకశిర మండల కమిటీ అధ్యక్షులుగా పి.నరేష్ మరియు ప్రధాన కార్యదర్శిగా నాగరాజులను సంఘం సభ్యులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నారాయణస్వామి, నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగులు , ప్రధాన కార్యదర్శి హేమావతి సూర్యనారాయణ, బేగార్లపల్లి నాగరాజు , వై.ప్రభాకర్ , జగదీష్ , నరేంద్ర , శివయ్య, హిందూపురం, పెనుగొండ నియోజకవర్గాల వాల్మీకి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టు వదలని విక్రమార్కుడు

### సి ఐ ఆంజనేయులుకు పోలీస్ అవార్డ్





**హిందూపురం మేజర్ న్యూస్:-** సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి పోలీస్ శాఖలో తొలుత స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత ఉద్యోగం చేసుకుంటూ బాగా చదివి పోటీ పరీక్షలు రాసి ఎస్ఐగా ఉద్యోగం సంపాదించాడు. అప్పటినుండి ఇప్పటివరకు పోలీస్ శాఖ లో పోలీస్ మార్కును సంపాదించుకున్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిరుపేద ప్రజలు సిఐ ఆంజనేయులను ఆదరించే తీరు ప్రజల్లో ఎంతో గౌరవం సంపాదించింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మొదటిసారి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలో నేరాలను అరికట్టాలని ఉద్దేశంతో సబ్ డివిజన్ టాస్క్ ఫోర్స్ ఎస్సైగా బాధితులు అప్పజెప్పారు. ఆయన నిజాయితీ నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఎన్నో రాజకీయా వొత్తిళ్లు ఎదుర్కొని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని చెప్పవచ్చు ఆయన పనితీరుపై జిల్లాలో ప్రజలందరూ ప్రశంసించారు. ఈ నేపథ్యంలో హిందూపురం ప్రాంతంలో అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూ మట్కా, గ్యాంబ్లింగ్ ,హత్యలు, అత్యాచారాల వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సాధించేవారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముచ్చటగా మూడోసారి ఎన్నికైన నేపథ్యంలో హిందూపురం అఫ్ గ్రేడ్ సి ఐ గా ఆంజనేయులు బాధ్యతలు చేపట్టారు. గత సంవత్సరం జూలై నెల లో హిందూపురం మండలం తూమకుంట పారిశ్రామికవాడ లోని ఎస్బిఐ బ్యాంక్ దోపిడీ కలకలం రేపింది అదే సమయంలో సీఐ ఆంజనేయులు కన్నతల్లి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో సెలవు పై వెళ్లారు. తల్లి బాగుగోగులు చూసుకుంటున్న సమయంలో తన లిమిట్స్ లోనే బ్యాంక్ దోపిడి సమాచారం రాగానే వెంటనే విధుల్లో చేరి ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని సాంకేతిక ఆధారాలు సేకరించి దాదాపు బ్యాంకులో 10 కేజీలు పైగా బంగారు ఆభరణాలు దోచుకెళ్లారని పక్క ఆధారంతో ఈ కేసును చాకచక్యంగా తనకున్న పరిజ్ఞానంతో దుండగులను గుర్తించి కేసును ఛేదించారు. ఈ కేసును పురోగతికి సాధించిన సిఐ ఆంజనేయులను గుర్తించిన ఉన్నత అధికారులు ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సిఐగా పురస్కారం అందజేశారు. ఇప్పటివరకు ఎన్నో అవార్డులు రివార్డులు సిఐ ఆంజనేయులు సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం 2025 చిలమత్తూరు మండలం నల్లబొమ్మలపల్లి లో అత్తా కోడళ్ళ పై అత్యాచారం చేసిన కేసులో కేవలం 24 గంటల కాలవ్యవధిలో నే నేరస్తులను పట్టుకోవడంలో ఆంజనేయులు కే దక్కింది.

## ముస్లింల రాజకీయ, సామాజిక ఎదుగుదలకు అనంత వెంకట్రామిరెడ్డి చారిత్రాత్మక కృషి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పార్టీ కోసం పనిచేసిన ముస్లిం మైనారిటీలకు జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ సామాజిక ఎదుగుదలకు చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక నాయకుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా 10 వర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని,?గతంలో అనేకమంది ముస్లిం నాయకులకు కీలక పదవులు దక్కేలా ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తుచేశారు. రషీద్ అహమ్మద్ ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మరియు మున్సిపల్ కార్పొరేటర్‌గా అవకాశం కల్పించారని,చర్మాల సిలర్ బాషా ను జిల్లా ఆర్.టి.ఏ సభ్యుడిగా నియామకం, ఒక ముస్లిం మహిళ మూర్షిదా బేగంను కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు టికెట్ ఇప్పించిన ఘనత వెంకటరామిరెడ్డి కే దక్కుతుందని తెలిపారు. కె.రిజ్వాన్ కు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా పదవి ఇప్పించిన ఘనత, కార్పొరేషన్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 10 మంది ముస్లిం మైనారిటీలకు కార్పొరేటర్లుగా ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి, వారి గెలుపునకు కృషి చేశారన్నారు. ఒక ముస్లిం మైనార్టీ వసీమ్ సలీంను అనంతపురం మొదటి మున్సిపల్ మేయర్ , మార్కెట్ చరిత్రలో మొదటి సారిగా ఒక మైనార్టీ ఏ.ఫయాజ్ ను మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా నియామకానికి సహకరించారని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం తపించే నాయకుడు ముస్లిం సమాజం ఎప్పుడూ వెన్నంటే ఉంటుందని బాకే హబీబుల్లా పేర్కొన్నారు.





## నరిగమ్మ గుడి తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత

- తెల్లవారుజాము నుంచి.. గుడి తరలింపుకు పోలీసు బందోబస్తు నడుమ రెవిన్యూ అధికారులు యత్నం
- తొలగింపును అడ్డుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు
- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు
- హైకోర్టు ఆదేశాల మేరకే గుడిని మరోచోట ఏర్పాటుకు స్థలం చూపిస్తాం
- అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రోడ్డున విస్తరణలో భాగంగా.. హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న మైసూరు నరిగమ్మ గుడిను... తొలగించి.. మరో చోటుకి తరలింపును.. ఆదివారం తెల్లవారుజాము నుంచి పోలీసుల భారీ బందోబస్తు మధ్య అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్ సమక్షంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా గుడి తొలగింపు సమాచారాను తెలుసుకున్న బిజెపి, వీహెచ్ పి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున గుడి వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు గుడి తొలగింపు ప్రక్రియను అడ్డుకున్నారు. తీవ్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు, పోలీసులతో బిజెపి నాయకులు వాగ్వాదానికి దిగారు. జిల్లాలో, నగరంలో అనేక చోట్ల నిబంధనలు అతిక్రమించి.. అక్రమ నిర్మాణాలు అనేకంగా వెలిశాయని, వాటిని ఎందుకు తొలగించలేదని. రెవెన్యూ అధికారులను బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ప్రశ్నించారు. హిందువుల ఆరాధ్య దైవంగా కొలిచే మైసూరు నరిగమ్మ గుడి అడ్డము వచ్చిందా అని అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మరొక చోటికి స్థలం చూపించి, గుడి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ఇక్కడి నుంచి ఆలయంలో కదిలించరాదని భీష్మించుకొని కూర్చోగా, రూరల్ పోలీసులు సిఐ శేఖర్, ఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు బిజెపి నాయకులు కార్యకర్తలు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అయితే గుడి తరలింపు సందర్భంగా పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు తరలివచ్చి ఏం జరుగుతుందోనని ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, పలు విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

### హైకోర్టు ఆదేశాల మేరకే .. నరిగమ్మ గుడి ఏర్పాటుకు మరో చోట స్థలం చూపిస్తాం : - కేశవ నాయుడు, ఆర్డీవో, అనంతపురం

రోడ్డు విస్తరణలో భాగంగా.. కళ్యాణ్ దుర్గం రోడ్డులో ఉన్న నరిగమ్మ గుడిని.. నేషనల్ హైవే, పలువురు సభ్యులు హైకోర్టుకు వెళ్లారని... రోడ్డులో ఉన్న గుడిని.. మరోచోట స్థలం చూపించి.. అక్కడ గుడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్న కోర్టు ఆదేశాల మేరకు... తాము .. రోడ్డులో ఉన్న నరిగమ్మ గుడిని తరలిస్తున్నామని, అయితే ఇక్కడే మరో అనువైన స్థలంలో గుడి ఏర్పాటుకు సలం చూపిస్తామని, ఆ స్థలంలో గుడి ఏర్పాటు చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశామని, ఇందులో ఎలాంటి హిందూ మత ద్వేషము లేదని, కేవలం కోర్టు ఆదేశాల మేరకే .. తొలగింపు చర్యలను చేపట్టినట్లు ఆర్డీవో తెలిపారు.

# మీరు రప్పా రప్పా.. మేము అభివృద్ధిలో రెప రెప!!





**వైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్**

**నగరంలో వైసీపీకి గట్టి షాక్.. 5వేలమంది మైనార్టీలు టీడీపీలో చేరిక**

**వైసీపీ అధికార ప్రతినిధి నియాజ్ తోపాటు 5వేల మంది పార్టీలో చేరిక**

**సాదరంగా ఆహ్వానించిన అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి**

**పులివెందుల తరహాలో మీకు ఇక్కడ డిపాజిట్లు రావాలన్న దగ్గుపాటి**

**మా విజయానికి ఇదే సంకేతమన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వైసీపీ నాయకులకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పినా.. వారు రప్పా రప్పా అంటున్నారని.. వారిది రప్పా రప్పా అయితే మాది అభివృద్ధిలో రెప రెప అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీలో కొందరు కీలక నాయకులతో పాటు సుమారు 5వేల మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నియాజ్, వైసీపీ నగర కార్యదర్శి రాణినగర్ అల్తాఫ్, వైసీపీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఇస్మాయిల్ దౌల, రుద్రంపేటకు చెందిన వైసీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహులు, అక్కులప్పల ఆధ్వర్యంలో 5వేల మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా వారు నగరంలోని రాంనగర్ నుంచి క్యాన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాంనగర్ లోని క్యాన్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, కోర్టు రోడ్డు, కొవ్వూరు నగర్ మీదుగా క్యాన్ ఫంక్షన్ హాల్ వరకు ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై తెలుగుదేశం జై దగ్గుపాటి నినాదాలతో నగర వీధులన్నీ దద్దరిల్లాయి. కేన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియాజ్ తోపాటు పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. వైసీపీలో ఎన్నో ఏళ్లుగా జెండాలు మేసినా తమకు గుర్తింపు దక్కలేదన్నారు. కేవలం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి అనుకూలంగా ఉన్న వారికే పదవులు ఇచ్చారన్నారు. పైగా ఐదేళ్లలో వైసీపీ మైనార్టీలకు చేసింది ఏమీ లేదని.. ఎమ్మెల్యే దగ్గుపాటి చేసిన అభివృద్ధి చూసి తాము పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి, ముస్లింల కోసం చేస్తున్న కార్యక్రమాలు చూసి 5వేల మంది పార్టీలో చేరారన్నారు. వైసీపీ నుంచి ఇంత మంది మైనార్టీలు బయటకు వచ్చారంటే వారికి ఎంత బాధ కల్గిందన్నది అర్థమవుతోందన్నారు. మైనార్టీలు 2024ఎన్నికల ముందు నుంచే టీడీపీకి మద్దతుగా ఉన్నారని.. అందుకే తనని 23వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో ఎప్పటి నుంచే పెండింగ్ లో ఉన్న ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనాలు అందించామన్నారు. విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారన్నారు. అనంతపురంలో కబరస్తాన్ తో పాటు జామీయా మసీదు కోసం కోటి రూపాయలు నిధులతో పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో అన్ని మసీదుల్లోనూ మరమ్మతులు, మౌళిక వసతులు కల్పించామన్నారు. ప్రస్తుతం తమపై నమ్మకంతో ఇంత మైనార్టీలు పార్టీలో చేరారని.. వారికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డిని 11సీట్లకు పరిమితం చేసినా ఇంకా వారికి బుద్ధి రాలేదని.. అందుకే ఆయన జన్మదినం రోజు రప్పా రప్పా అంటూ బ్యానర్లు కట్టడం, పొట్టేళ్లను నరికి రక్తంతో వాటికి రక్తాభిషేకం చేసి భయానక పరిస్థితులు సృష్టిస్తున్నారన్నారు. ఇంకా వారు అధికారంలో ఉన్నామనే విధంగా కలలుకంటున్నారన్నారు. వారు ఎంత రెచ్చగొట్టినా ముఖ్యమంత్రి చంద్రబాబు మాటకు కట్టుబడి సంయనం పాటిస్తున్నామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల తరహాలో డిపాజిట్లు కూడా రాకుండా వైసీపీని ఓడించి 50డివిజన్లు, 4పంచాయతీల్లో గెలుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

**రానున్న స్థానిక సంస్థల్లో**
**మా విజయానికి ఇదే సంకేతం.. పూల నాగరాజు**

వైసీపీలో సాగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలతో విసిగిపోయి చాలా మంది ఆ పార్టీ వీడుతున్నారని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. ఒకేసారి 5వేల మంది మైనార్టీలు పార్టీలో చేరారంటే.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా విజయానికి సంకేతమన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆయనతోనే మాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో పార్టీలో చేరుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని.. ఈ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వైసీపీ మాత్రం ఇంకా దౌర్జన్యాలతోనే తమ మనుగడ సాగించాలనుకుంటోందన్నారు. అందుకే మెడికల్ కళాశాలలకు టెండర్లు వేస్తే.. భవిష్యత్ లో అరెస్ట్ చేస్తామని బెదిరించే వరకు వెళ్తున్నారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయి ఉండి కూడా ఓర్పు, నేర్పుతో ఉండే చంద్రబాబు ఎక్కడ, ఒక్క ఓటమి జీర్ణించుకోలేక కుట్రలు పన్నుతున్న జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని పూల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండ ప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీ సైపుల్లా, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ సభ్యుడు ఇస్మాయిల్ ఆజాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండవీటి భావన, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో భారత్ బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కే ఓబులేసు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**

భారత్ బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కే ఓబులేసు ఆధ్వర్యంలో, సగర యువసేన రాష్ట్ర అధ్యక్షులు సగర పవన్ కుమార్ అధ్యక్షతన మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతి స్థానిక బీసీ ఎస్సీ ఎస్టీ బాలికల హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కుష్బూ మహమ్మదీయ మత గురువులు నవాజ్ సాహెబ్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మధు, సగర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్రీకాంత్, ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ వరప్రసాద్ బహుజన మైనారిటీ నాయకులు జాకీర్ హుస్సేన్ మేదర సంఘం రాష్ట్ర సెక్రెటరీ నాగరాజు, రజక సీనియర్ నాయకులు కిరణ్ శాంతిసేన రక్తదాతల సంస్థ అధ్యక్షులు పవన్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులు సావిత్రిబాయి పూలే ఔన్నత్యాన్ని వివరిస్తూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బాలికలు వారి యొక్క భవిష్యత్తుని చక్కగా తీర్చిదిద్దుకోవాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్, సగర యువసేన ఉపాధ్యక్షులు సుకుమార్, భారత్ బహుజన ఫ్రంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.